

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

భారతీయ పర్వదినాలలో అత్యంత విశిష్టమైన శివరాత్రి పండుగ సందర్భంగా తెలుగువారందరికీ శుభాకాంక్షలు. మీ ఇంటిల్లిపాదికీ ఆ భోళాశంకరుడు ఆరోగ్య, ఆనంద, ఐశ్వర్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నా

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

## వైసీపీని వణికిస్తున్న 'చంద్రాస్త్రం'

- సహాయనిరాకరణ పిలుపుతో టిడిపి శ్రేణుల్లో నూతనోత్తేజం
- 8 కిలోమీటర్ల పొడవునా అనపర్తి మార్చ్
- నాడు బ్రిటిష్ చట్టాలకు... నేడు వైసీపీ ప్రభుత్వ చట్టలకు వ్యతిరేకంగా
- నాడు మహాత్మా గాంధీ... నేడు చంద్రబాబు
- సైతాను ప్రభుత్వమన్న గాంధీ... సైకో ప్రభుత్వమన్న చంద్రబాబు
- చంద్రబాబు వ్యూహంతో ఆత్మరక్షణలో పడిన అధికార పార్టీ

రాజకీయాలలో కాకలుతీరిన అపర చాణుక్యుడు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దెబ్బకు అధికార పార్టీ ఆత్మరక్షణలో పడింది. రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రజాక్షేత్రంలో అలుపెరగని పోరాట జరుపుతున్న చంద్రబాబుతో పాటు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌లను నియంత్రించేందుకు పన్నుతున్న పన్నాగాలు అన్నీ



బెడిసికొడుతుండటంతో వైసీపీ నాయకులకు దిక్కుతోచటం లేదు. ప్రభుత్వ అణచివేత, దమనకాండ శ్రుతిమించింది. ఇదే అదనుగా

14లో

### 'తూర్పు' పోలీసులకు ఎన్ఎస్జీ నోటీసులు

జెడ్ ప్లస్ కేటగిరిలో ఉన్న టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారంటూ ఢిల్లీ ఎన్ఎస్జీ తూర్పుగోదావరి జిల్లా పోలీసులకు నోటీసులు జారీ చేసింది. చంద్రబాబు నాయుడిని ఎలా నడవనిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నడిచిన సమయంలో జామర్లు లేకుండా, అంబులెన్స్ సదుపాయం ఎందుకు కల్పించ లేదని ప్రశ్నించింది. ఆ సమయంలో ఎవరైనా రాళ్లతో దాడి చేసే ప్రమాదం ఉన్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపడింది.

## జనయాత్రగా మారిన పాదయాత్ర

- అడుగడుగునా ఆటంకాలే.. అయినా ముందుకే
- యుద్ధవాతావరణం సృష్టించినా వెరవని టిడిపి శ్రేణులు
- మూడువారాలకే అధికారపార్టీకి ముచ్చెమటలు
- మానవత్వం, నమ్మకం, భరోసాతో వినూత్న సంప్రదాయానికి నాంది పలికిన లోకేష్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన 'యువగళం' నేడు జనగళం అయింది. పాదయాత్ర ప్రజాయాత్రగా మారింది. చిత్తూరు జిల్లాలో ప్రారంభమయిన యువగళం పాదయాత్ర నిర్విరామంగా 22 రోజులపాటు కొనసాగి జనప్రవాహంలా సాగుతున్నది. 2024 ఎన్నికల భవిష్యత్ సంకేతాలు అధికార పార్టీ నాయకులకు అప్పుడే కనిపించసాగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం ఒక్కరోజు విరామం ప్రకటించారు. యువగళం పాదయాత్ర ద్వారా లోకేష్ క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. క్షేత్రస్థాయిలో వివిధ వర్గాల ప్రజలతో మమేకం కావటం. వారి సమస్యలపట్ల లోకేష్ స్పందిస్తున్న తీరు అందర్నీ ఆకట్టుకుంటోంది. కుల, మత, వయో తారతమ్యాలు లేకుండా అందర్నీ కలుపుకుంటూ ఆప్యాయంగా పలకరిస్తున్న లోకేష్ సరికొత్త సంప్రదాయానికి నాంది పలికారు. అన్నివర్గాలకు తాను దగ్గర కావటంతో పాటు తెలుగుదేశం పార్టీని సైతం చేరువ చేయటంలో లోకేష్ సఫలీకృతులయ్యారు. యువగళం పాదయాత్ర ప్రారంభం అయిన నాటినుంచి దానికి ఏదో ఒకవిధంగా ఆటంకాలు కల్పించే ప్రయత్నాలు కొనసాగుతూనే వున్నాయి. అయితే అవన్నీ బెడిసికొడుతున్నాయి. ప్రధానంగా పోలీసుల సహకారంతో ప్రజలలో ఒకవిధమైన భయానక వాతావరణం సృష్టించాలన్న ప్రయత్నం సఫలం కాలేదు. శ్రీకాళహస్తి పట్టణంలో ప్రవేశించే సమయంలో పెద్దఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. దానిపొడవునా పోలీసు రక్షణ వాహనాల సంచారం, సైరన్‌ల మోతలు, పోలీసులతో పాటు పారా మిలిటరీ బలగాల బూట్ల చప్పుళ్ళు, అడుగడుగునా తనిఖీలు వంటి చర్యలతో ఉద్విగ్న



వాతావరణం నెలకొంది. శ్రీకాళహస్తి దేవస్థానానికి వెళ్ళి దైవదర్శనం చేసుకునేందుకు సైతం లోకేష్ అనుమతించలేదన్న

14లో




## తెలుగుజాతి స్ఫూర్తిని దెబ్బతీయలేరు



**- చంద్రబాబు వెల్లడి**

పోలీసుల లాఠీలు, బ్యారికేడ్‌లు తెలుగుజాతి స్ఫూర్తిని. సంకల్పాన్ని దెబ్బతీయలేవని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అధికార దుర్వినియోగం ద్వారా ప్రజల్లో తలెత్తిన తిరుగుబాటును అణచి వేయాలని చూడటం సిఎం జగన్‌లోని అపరిపక్వత కు, పిరికితనానికి నిదర్శనం అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా

14లో

# ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

సోమశిల ద్వారా కృష్ణాజలాలు తెస్తానని చెప్పాడు. అలా ప్రజల్ని మోసగించి ఓట్లు దండుకున్నాడు. ఎమ్మెల్యే అయ్యాక సోమశిలవైపు కన్నెత్తికూడా చూసిందిలేదు.

–గొట్టిముక్కల రఘురామరాజు,టీ.ఎన్.టీ.యూ.సీ రాష్ట్ర అధ్యక్షులు



## యువగళం పాదయాత్ర షెడ్యూల్

టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర వివరాలు

ఇప్పటి వరకు నడిచిన దూరం 296.6కి.మీ

23వ రోజు షెడ్యూల్(19.02.2023)

ఉదయం

8.00: శ్రీకాళహస్తి ఆర్టీవో ఆఫీస్ ఎదుట విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభం

8.20: మిట్టకండ్రిగలో స్థానికులతో మాటామంతి

10.00: తొండంనాడులో స్థానికులతో మాటామంతి

10.15: తొండమానుపురం దిగువ వీధిలో 300 కి.మీ పూర్తి అయిన సందర్భంగా శిలాఫలకం ఆవిష్కరణ.

10.20: తొండమానుపురం దిగువ వీధిలో మహిళలతో ముఖాముఖి

11.10: సుబ్బానాయుడు కండ్రికలో స్థానికులతో మాటామంతి

మధ్యాహ్నం

12.30: వెంకటాపురంలో భోజన విరామం

2.00: బండారుపల్లిలో స్థానికులతో మాటామంతి

సాయంత్రం

4.30: కోబాకలో వన్యకుల క్షత్రియులతో సమావేశం

5.30: కోబాక విడిది కేంద్రంలో బస

## అరాచక ప్రభుత్వంకు ప్రజలే బుద్ధి చెప్పాలి : టిడిపి నేతలు



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆదేశాల మేరకు అనపర్తిలో శుక్రవారం నాడు మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు చేస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పేరుతో చేపట్టిన యాత్రను పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని, పోలీసుల తీరుకు నిరసన తెలుపుతూ శనివారం నాడు రాజాం పట్టణం టిడిపి కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు నియోజక వర్గం తెదేపా నేతలు నినాదాలు చేస్తూ కళ్లకు గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నరని తెదేపా నేతలు మండిపడ్డారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని జగన్మోహన్ రెడ్డి కాలరాస్తున్నారని. ప్రజలు తమ నిరసనలు తెలిపేందుకు రోడ్లపై బైఠాయించడం చూసాం కానీ విధి నిర్వహణలోని పోలీసులు రోడ్డు మీద కూర్చో వడం వైసీపీ పాలనలోనే చూస్తున్నామన్నారు. భవిష్యత్తులో అరాచక ప్రభుత్వంకు ప్రజలే బుద్ధి చెప్పా లని తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజాం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల పరిచయ వేదిక



పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురంలో మాజీ ఎమ్మెల్యే చిరంజీవి మాష్టారు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావుని పరిచయం చేస్తూ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిరంజీవి మాట్లాడుతూ వేపాడ చిరంజీవి రావు గెలుపునకు ప్రతీ టిడిపి కార్యకర్త, నాయకుడు సమైక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధికి,పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

## పోలీసుల వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నాం



జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అనపర్తి పర్యటనలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు వ్యవహరించిన తీరని ఖండిస్తూ బీసీ రోడ్డు కాకతీయ ఐటిఐ జంక్షన్ వద్ద ఉన్న భారతరత్న డాక్టర్. బిర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా ప్రతిపక్ష నాయకులు హక్కులను కాలరాస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ తీరును ఖండిస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. చంద్రబాబు చేపట్టిన ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకి వస్తున్న ప్రజా స్పందన చూసి ఓర్వలేక. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదాల కింద ప్రకంపనలో మొదలయ్యే అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు గొంతు అని చూసిన ఏ ఒక్కరో చరిత్రలో బ్రతికి బట్ట కట్టలేదని అన్నారు. రాష్ట్ర పోలీసులు ఫ్యాక్షనిస్టు రాజారెడ్డి రాజ్యాంగాన్ని పక్కనపెట్టి. భారతరత్న అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు.



తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి వర్యులు, కురుపాం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ శత్రుచర్ల విజయరామరాజుతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు గూర్చి మాజీ మంత్రి వర్యులు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

## అవినీతి, అక్రమార్జనలో కాళహస్తి ఎమ్మెల్యే : సయ్యద్ రఫీ



అలీబాబా 40దొంగల్లో ముందువరసలో కాళహస్తి వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మదుసూదన్ రెడ్డి ఉన్నాడు. భూములు, ప్రజల ఆస్తులు, ఇళ్లు, మింగేస్తున్న మదుసూధన్ రెడ్డి ఆఖరికి దేవుడి గుడిని కూడా తన అవినీతి వనరుగా మార్చుకున్నాడని టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు.శ్రీకాళహస్తిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్ణముఖినది పరిసరాల్ని అభివృద్ధిచేస్తానని రూ.18కోట్లు తినేశాడు. డంపింగ్ యార్డ్ భూమిని కాజేశాడు. స్వర్ణముఖి నదిలోని ఇసుకను కొల్లగొడు తున్నాడు. రేణిగుంట మండలం అనాశకం పల్లెలో రూ.1000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని క్రైంకర్యంచేశాడు. ఏర్పేడు మండ లంలోని పరిశ్రమలవారిని బెదిరించి రూ.500కోట్లు కొట్టేశాడు. కరోనా సమయంలోకూడా మధుసూదన్ రెడ్డి దోపిడీ ఆగలేదు.కల్తీసారా తయారీతో వేలాది కుటుంబాల్ని రోడ్డుపాలు చేశాడు. నియోజ కవర్గంలోకి కాంట్రాక్టర్లను అడుగుపెట్ట నీయకుండా అన్నిపనులు తనమనుషులతోనే చేయిస్తూ, కమీష న్లు దండుకుంటున్నాడు. ల్యాంకో యాజమాన్యం మధుసూదన్ రెడ్డి బెదిరింపులకు భయపడి, సంస్థనే మూసేసింది. దాంతో వందలాదికుటుంబాలు ఉపాధికోల్పోయి రోడ్డునపడ్డాయి. చెరువులు, కుంటలు, 22 ఎ నిషేధితభూములు, అసైన్డ్ భూముల్ని కూడా కొట్టేస్తున్నాడు.

## ప్రతి పక్షాల సభలను అడ్డుకోవడం చేతకానితనం : మాడుగుల



తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే చంద్రబాబు సభలను అడ్డుకుంటున్నారు. ఏపీ రాష్ట్ర డిజిపి పోలీస్ మాన్యువల్‌ను పక్కనపెట్టి వైసిపి మాన్యువల్‌ను అమలుపరుస్తున్నారని తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మాడుగుల భానుప్రకాష్ అన్నారు. చంద్రబాబు, లోకేష్ సభలు అంటే జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు భయంతో వణికిపో తున్నారు. ఢిల్లీనే ఎదిరించిన దమ్మున్న నాయకుడు అని చెప్పుకుంటున్న జగన్ ధైర్యం చంద్రబాబునుని చూసి ఎటు పోతుంది? జగన్ రెడ్డి కన్నా నియంతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. ప్రతిపక్ష నాయకుడి సభలకు రక్షణ కల్పించలేని చేతగాని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి.



పార్వతీపురం మండలం గొచ్చెక్క పంచాయితీ గిరిజన గ్రామాలు లిడికి వలస, కొత్త లిడికి వలస లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జీ బొబ్బిలి చిరంజీవులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రతిపక్షాలను నియంత్రించేందుకు వారి భావ ప్రకటన స్వేచ్ఛను హరించేందుకు జీవో నెంబర్ ఒకటి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. బ్రిటీష్ కాలంలో ఆ జీవోను వారు కూడా అమలుపరచలేదు.
– ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు

# చంద్రబాబు రోడ్‌షోను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య : రెడ్డి అనంత కుమారి



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మూడు రోజులు పర్యటనలో భాగంగా అనపర్తి విచ్చేయుచున్న చంద్రబాబు నాయుడు రోడ్డు షోను అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని టిడిపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తూ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛ హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్న వైసిపి ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురి కాక తప్పదని ఆమె హెచ్చరించారు. అనపర్తి నియోజకవర్గం విచ్చేయుచున్న చంద్రబాబు నాయుడు ను బలబద్రపురం గ్రామం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు కాన్వాయ్‌కు అడ్డంగా వాహనాలు నిలిపివేశారు. దీంతో ఆగ్రహించిన చంద్రబాబు నాయుడు ఏడు కిలోమీటర్లు పాదయాత్ర చేసి అనపర్తి చేరుకున్నారు. అక్కడ కూడా పోలీసులు మితిమీరి ప్రవర్తించారు. కరెంటు లైట్లు ఆఫ్ చేసి మైక్ ను ఆపివేశారు. సభ జరగకుండా అడ్డుకున్నారు. దాంతో ప్రజలు కార్యకర్తలు ఉద్రిక్తతకు లోనయ్యారు.

# స్వేచ్ఛను హరిస్తున్న వైసిపి ప్రభుత్వం : ముద్దరబోయిన

రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ నియంతృత్వ పోకడలతో భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తోందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దర బోయిన వెంకటేశ్వరరావు విమర్శించారు. నూజివీడు శ్రీనివాస సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వరాజ్యాంగ విరుద్ధ చర్యలను నిరసిస్తూ వినతి పత్రాన్ని అందించి రోడ్ పై బైటాయించి నిరసన తెలియచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రంగా పనిచేస్తూ శాంతిభద్రతలకు పరిరక్షణకు చర్యలు తీసుకోవలసిన పోలీస్ ఇతర శాఖల అధికారులు ప్రభుత్వ పెద్దల ఒత్తిళ్లకు లొంగి శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చర్యలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి లో ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత నారా



చంద్రబాబు నాయుడు సభకు అనుమతి ఇచ్చిన పోలీసులు సాయంత్రానికి అనుమతి లేదంటూ పేర్కొనడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం వారిపై లాఠీచార్జ్ చేయడంతో పాటు ఏకంగా జడ్ ప్లస్ కేటగిరీలో ఉన్న చంద్రబాబు నాయుడు కాన్వాయ్‌కి ట్రాఫిక్ క్లియర్ చేయాల్సింది పోయి వారే వాహనాలను అడ్డుపెట్టడం చూస్తే రాజ్యాంగ వ్యవస్థ ను రాష్ట్రంలో ఏ మేరకు పోలీసులు అమలు చేస్తున్నారో అర్థమవుతుంది అన్నారు.

# అనపర్తిలో సభను అడ్డుకోవడం అన్యాయం : మాజీ ఎమ్మెల్యే వర్మ



జాతీయ అధ్యక్షులు చంద్రబాబు తూర్పు గోదావరి జిల్లా అనపర్తిలో సభ నిర్వహించ కుండా పోలీసులే అడ్డుకున్నారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ దుయ్యబట్టారు. ఉదయం సభకు అనుమతి ఇచ్చి సాయంత్రం అనుమతి లేదంటూ సభను అడ్డుకోవడం నిరసిస్తూ పిఠాపురం మున్సిపాల్ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ప్రజలు హక్కులు కాల రాసే విధముగా ప్రతిపక్షాలను అణిచి వేయడమే పనిగా ఈ ప్రభుత్వం ఉందని, పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించకుండా జీవో నెం.1 తెచ్చి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారు. వైసిపి పాలనలో మాత్రం రాష్ట్రంలో ప్రజలు కనీసం నోరు తెరిచి తమ అభిప్రాయాన్ని చెప్పలేని దుస్థితి నెలకొంది. జెడ్ ప్లస్ రక్షణ ఉన్న చంద్రబాబు నాయుడు వస్తుంటే ట్రాఫిక్ క్లియర్ చేయాల్సిన పోలీసులే ఆయన కాన్వాయకి అడ్డంగా రోడ్డు పై ధర్నాకు కూర్చున్నారు. స్వతంత్రంగా పని చేయాల్సిన పోలీసులే అధికార ప్రభుత్వ పెద్దల ఒత్తిలకు తలొగ్గి చట్టాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# పర్యటనను అడ్డుకోవడంపై నిరసన ర్యాలీ



తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనటానికి అన్ని రకాల అనుమతులు తీసుకుని అనపర్తి నియోజకవర్గం పర్యటనకు వెళ్తే తాడేపల్లి లో ఉన్న సైకో జగన్ ఆదేశాలతో అనుమతి ఇచ్చిన పోలీసులే అనుమతి లేదంటూ పలు విధాలుగా అడ్డుకోవటం ప్రశ్నించిన తెదేపా నాయకులు, కార్యకర్తలపై లాఠీ చార్జి చేయడాన్ని నిరసిస్తూ కార్యకర్తలతో కలసి నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్రాన్ని, ప్రజాస్వామ్య బద్ధంగా వచ్చిన హక్కులను కాపాడాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.

## చంద్రబాబు నాయుడుని అడ్డుకోవడం దుర్మార్గం : మాలేపాటి



తూర్పుగోదావరి జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటనలో ఆయన కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా పోలీసులు అడుగడుగునా అడ్డగింతను నిరసిస్తూ కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కావలి పట్టణ ట్రంకు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాలపై వినతి పత్రం అందించారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం : మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్



రాష్ట్రంలో రాజ్యాంగ మౌలిక స్వరూపానికి వ్యతిరేకంగా ప్రమాదంలో ప్రజాస్వామ్యం ప్రజల హక్కుల కాలరాస్తూ రాష్ట్ర సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన జరుగు తుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కళ్ళకు గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహానికి రమేష్ కుమార్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.



పెదకూరపాడు మండల కేంద్రములో పెదకూరపాడు గ్రామంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నార చంద్ర బాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా అనపర్తి లో నిర్వహించాల్సిన సభను పోలీసులే ప్రొద్దున అనుమతి ఇచ్చి సాయత్రం అనుమతి లేదంటూ లాటి చార్జి చేసి సభను అడ్డుకోవడం పై నిరసిస్తూ పెదకూరపాడు లోని ఎన్ టి ఆర్ విగ్రహం నుండి బయల్దేరి బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించిన టిడిపి నేతలు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



మంత్రిగా పని చేసిన జవహర్ ను పోలీస్ స్టేషన్‌లో నేలపై కూర్చోబెట్టి అవమానిస్తారా? దళితులంటే సీఎం జగన్ కు అంత చిన్న చూపా? జవహర్ ను అవమానించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి - టిడిపి ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



## రాజ్యాంగాన్ని కాపాడాలి

తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఏ కొండూరు మండలంలో మండల అధ్యక్షులు గద్దీ కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ శావల దేవ దత్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో సైకో జగన్ రెడ్డి పరిపాలనలో భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షం గొంతు నొక్కాలని ఉద్దేశంతో చంద్రబాబునాయుడు పర్యటనకు అదేవిధంగా నారా లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగబద్ధంగా నడవాల్సిన పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడాలని అలా చేయని ఈ సైకో పోవాలి సైకిల్ రావాలి. ఖర్మ ఖర్మ ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే నినాదాలతో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గద్దీ కృష్ణారెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు పొన్నెబోయిన నాగేశ్వరరావు , అలవాల రమేష్ రెడ్డి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావతు భీమా, షేక్ రజాక్ గారు, నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతి నిధి రేగళ్ళ బాలకోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెదకూరపాడులో టిడిపి నిరసన

పెదకూరపాడు మండల కేంద్రము లో పెదకూరపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సభకు పోలీసులే ప్రొద్దున అనుమతి ఇచ్చి సాయత్రం అనుమతి లేదంటూ సభను అడ్డుకోవడం, కార్యకర్తలపై లాటిచార్జి చేయడాన్ని టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. టిడిపి కార్యకర్తలపై లాఠీ ఛార్జ్ చేయడం చూస్తుంటే సైకో పాలనకు ఇదే ఉదాహరణ అని ఆవేదన వ్యక్తం చేశారు. పెదకూరపాడు లోని ఎన్ టి ఆర్ విగ్రహం నుండి టిడిపి శ్రేణులు బయల్దేరి బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు, అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



భట్టిప్రోలు గ్రామములో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు.



## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత

మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు కాన్వాయి ముందుకు వెళ్లకుండా ఆపిన అధికారులు, పోలీస్ సిబ్బందికి వ్యతిరేకంగా ప్రత్తిపాడు నియోజకవర్గం కో ఆర్డనేటర్ డాక్టర్ మాకినేని పెద రత్తయ్య గారి ఆదేశాల అనుసారం వట్టిచెరుకూరు మండలం కోర్నెపాడు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నవ పూర్ణచంద్రరావు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పమనులు ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజ్యాంగ మౌలిక స్వరూ పానికి వ్యతిరేకంగా పాలన జరుగుతుందని, ప్రజాస్వా మ్యం ప్రమాదంలో పడిందని, ప్రజల హక్కులకు భంగం వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనంపూడి అంకమ్మరావు, మండల మైనారిటీ అధ్యక్షులు మిలిటరీ మస్తాన్‌వలి, పుల్లడిగుంట గ్రామ అధ్యక్షులు ముప్పరాజా తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

## పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గం



చంద్రబాబు పర్యటనను పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గం. పోలీసులు ఉన్మాదుల్లా ప్రవర్తించారు. ఏపిలో అసలు ప్రజాస్వామ్యం ఉందా? అనపర్తి ఘటనకు డీజిపి సమాధానం చెప్పాలి. గతంలో ఇలాంటి ఘటనలో దేశంలో ఎక్కడా చూడలేదని బాపులపాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. జగన్ పాలనలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయింది. సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలిసులే ప్రధాన ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కాన్వాయ్ ని అడ్డుకోవడం దుర్మార్గం. దేశంలో ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగలేదు. జగన్ రెడ్డి పాదయాత్ర చేస్తే చంద్ర బాబు నాయుడు రక్షణ ఇచ్చారు. బాపులపాడు యెండివో కార్యాలయం డా బి.ఆర్ అంబెడ్కర్ విగ్రహం,బాబు జగజ్జీవన్‌రాం విగ్రహాల వద్ద పార్టీ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమ వర ప్రసాద్,రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర బిసి కార్య నిర్వాహక కార్యదర్శి చెన్నూబోయిన శివయ్య,మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గండేపూడి నితీష్ కుమార్,జిల్లా మహిళ అధికార ప్రతినిధి వడ్డేల్లి లక్ష్మీ, మండాది రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అనపర్తి ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు



రాష్ట్రం లో జగన్ రెడ్డి వై సి పి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోంది. అనపర్తి సంఘటన ప్రజాస్వామ్య వ్యవస్థ కు గొడ్డలి పెట్టు. తెలుగుదేశం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సభలను అడ్డు కోవడం ఇది నియంత పరిపాలనలా ఉన్నది అని తెలుగుదేశం నాయకులు అన్నారు. రాజ్యాంగ ప్రసాదించిన హక్కులను పరిరక్షించాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ మూర్తికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు,రాష్ట్ర తెలుగుయు వత అధికార ప్రతినిధి వక్కింటి అజయ్ కుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతి నిధి ఆళ్ల సాంబయ్య జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్ పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ యస్సి సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనగపూల నరసింహారావు పొట్ల ఆంజనేయులు గన్నం నేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి నాయకుల నిరసన



డా: బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా. ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా. ప్రజల హక్కులు కాలరాసేవిధంగా, ప్రతిపక్షాలను అణచివేసేవిధంగా ఈ రాష్ట్రప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ కాకుమానులో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న రాష్ట్ర తెలుగు రైతుప్రధానకార్యదర్శి నక్కల అగస్టీన్ బాబు, గ్రామపార్టీ అధ్యక్షుడు నల్లమోతు పూర్ణచంద్రరావు, ఎలీషా, బుల్లియ్య, సత్యనారాయణ, ఫ్రాన్సిస్, మోషే, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



అనపర్తి నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు పర్యటనను ఈ సైకో జగన్మోహన్ రెడ్డి పోలీసులతో అడ్డుకున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. 2024 ఎలక్షన్లో త్వరగా సాగనంపాలి.

- నక్కా ఆనంద్‌బాబు, మాజీ మంత్రి

# అనపర్తిలో చంద్రబాబును అడ్డుకోవడం దుర్మార్గం : టిడిపి నాయకులు



అనపర్తిలో నిన్న రాత్రి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకొని మీటింగ్ జరగకుండా ఆపినందుకు దుర్మార్గ చర్య అని హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో "సైకో పోవాలి సైకిల్ రావాలి "పోలిసుల నిరంకుశ వైఖరి విడనాడాలి. డా.బిర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడమని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు తాటి రెడ్డి పిచ్చిరెడ్డి, మండల నాయకులు మురహరి నర్సయ్య,కందుల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కూడలి దశరథ,తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి,ధారా నారాయణ, దుగ్గెంపూడి అంకిరెడ్డి,కొప్పుల బాల,గంటా పెద్దిరెడ్డి,గాయం చెన్నారెడ్డి, బాల గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యటనను అడ్డుకోవడం దారుణం



గూడూరు మండలం నందు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకోవడం, కార్యకర్తలపై లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ స్థానిక సంజీవయ్య నగర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఇన్చార్జి ఆగిపోగు ప్రభాకర్, ఎల్ సుధాకర్ రెడ్డి కడియాల గజేంద్ర గోపాల్ నాయుడు, కే విజయ రాఘవ రెడ్డి, డి సుందర్ రాజు . తులసి కృష్ణ నాగపా యాదవ్ మనన్ భాష సులేమాన్ భాష గుడిపాడు పార్వతయ్య చందు దుర్గా మదర్ సాహెబ్ కాకి సుంకన్న కళ్యాణ్ రఘు ట్రాక్టర్ గోరంట్ల తిమోతి వంశీకృష్ణ యాదవ్ మాల పుల్లన్న తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



గూడూరు నియోజకవర్గం,మన గూడూరు- మన సునీల్ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటనను పోలీస్ వారు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ, నాయకులు కార్యకర్తలతో కలసి పట్టణంలోని స్వర్ణ భారత నగర్ నందు సెల్ ఫోన్ టార్చ్‌లతో నిరస న వ్యక్తం చేసిన మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## నిరసన ర్యాలీ



బాపట్ల జిల్లా /వేమూరు నియోజకవర్గం /వేమూరులో జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, అనపర్తిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా వేమూరు నియోజకవర్గం,మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగిందని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. వేమూరు సెంటర్ నుండి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు ఆధ్వర్యంలో వేమూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా /వేమూరు నియోజకవర్గం /కొల్లూరు జాతీయ తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు, మాజీ మంత్రి శ్రీ నక్కా ఆనంద్ బాబు ఆదేశాలతో నిన్న అనపర్తి లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగింది.



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనను అడ్డు కున్నందున సైకో ప్రభుత్వము మీద నిరసన తెలుపుతూ అంబేద్కర్‌కి వినతి పత్రము పర్చారు శాసనసభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందించడం జరిగింది.



ఇదేమి కర్మ రాష్ట్రానికి, మా మహిళలకు, మా గోమాతకు అంటూ నెల్లూరు నగర మహిళా అధ్యక్షురాలు రేవతి

# రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



> అనపర్తిలో చంద్రబాబు సభను పోలీసులు అడ్డుకోవడం దారుణం. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులే దానికి విఘాతం కలిగించడం బాధాకరం.
>
> - పయ్యావుల కేశవ్



## టిడిపి నాయకుల నిరసన

చంద్రబాబునాయుడు పర్యటనను అడుగడుగునా అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ పీలేరు నియోజకవర్గం గుర్రం కొండ టౌన్. పార్టీ ఆఫీస్ వద్ద అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మూడున్నర ఏళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్‌లో అడుగ డుగునా రాజ్యాంగ ఉల్లంఘన. చట్టాల ధిక్కరణ జరుగుతోంది. వైసిపి ప్రభుత్వం ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల్ని కాలరాస్తూ సామాన్య ప్రజల నుంచి ప్రతిపక్ష పార్టీ నేతల వరకు అందరిని వేధింపులకు గురిచేస్తుంది. ప్రభుత్వ వైఫల్యాలు. అవినీతి ప్రశ్నిస్తే అక్రమ కేసులతో వేధిస్తున్నారు.

## సభలను అడ్డుకోవడం సరి కాదు

**మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి**

నారా చంద్రబాబు నాయుడు అనపర్తి సభకు పోలీసులు అనుమతి ఇచ్చి మళ్లీ రద్దు చేసి పర్యటనను అడ్డుకోవడం ఇది చాలా సిగ్గుచేటు అని మంత్రాల యం నియోజకవర్గం ఇంచార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రతిపక్షాల పార్టీ పైన కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఆంధ్రప్రదేశ్లో జగన్ ప్రభుత్వం ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేస్తుందని విమర్శించారు పోలీసులను అడ్డుపెట్టుకొని నారా చంద్రబాబు నాయుడు సభను అడ్డుకోవడం సరికాదన్నారు.



చంద్రబాబునాయుడు అనపర్తి పర్యటన సందర్భంగా జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకొని మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ పిలుపు మేరకు రామగిరి మండలంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం జరిపి వినతి పత్రం అందించడం జరిగింది.



వచ్చే నెలలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర శ్రీ సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించనున్న నేపథ్యంలో బత్తలపల్లి మండల నాయకులతో యువగళం పాదయాత్ర కు అందరూ సన్నద్ధం కావాలని పిలుపు ఇచ్చిన రాష్ట్ర అధికార ప్రతినిధి ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారు.



## పోలీసులు వైసిపి సెక్షన్ అమలు చేస్తున్నారా ?

- మాజీ శాసన సభ్యులు బి వి జయనాగేశ్వర రెడ్డి

బలభద్రపురం దగ్గర భారీ ఎత్తున పోలీసులు మోహరించి రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడు కాన్వాయ్ ను అడ్డుకోవడం పిరికిపంద చర్య అని మాజీ శాసనసభ్యులు బి వి జయనాగేశ్వర రెడ్డి అన్నారు. పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ బలభద్రపురం గ్రామం దగ్గర నారా చంద్ర బాబు నాయుడు వాహనాలను అడ్డుకుంటే సెల్ ఫోన్ లైట్ వెలుతురులో బలభద్రపురం నుండి అనపర్తి కు సుమారు 5 కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అనపర్తి గ్రామంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారని. అసలు రాష్ట్రంలో పోలీసులు ఐపీసీ సెక్షన్ అమలు పరుస్తున్నారో లేక వైసిపి సెక్షన్ అమలు పరుస్తున్నారో అర్థం కావడం లేదని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం అమలు చేస్తున్నారా ? లేక రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారా ? అని ప్రశ్నించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## పోలీసుల తీరుపై టిడిపి నిరసన



చంద్రబాబు నాయుడు అనపర్తి పర్యటనను అడ్డుకున్న పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ అడ్డుకోవడాని నిరసిస్తూ కదిరి టిడిపి మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జి కంది కుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి. నల్ల బ్యాండ్లు ధరించి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల సమస్యలు తెలుసుకోవడంలో భాగంగా వనపర్తి లో పర్యటిస్తుంటే అడుగడుగున పోలీసులు అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తే మేము ఏనాడు అడ్డుకోలేదని గుర్తు చేశారు. మీలాగా పాదయాత్రలను అడ్డు కోవాలని మేము చూసి ఉంటే, జగన్మోహన్ రెడ్డి గడప దాటి బయటకు వచ్చేవారని గుర్తు చేశారు. పోలీసులు కూడా ఒకటి గుర్తుపెట్టుకోవాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిపక్ష నాయకులు పాదయాత్ర చేస్తుంటే ఈ సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కొందరు పోలీసులు అత్యుత్సాహంతో అడ్డంకులు సృష్టిం చే వారిపై మేము అధికారంలోకి వచ్చిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం సరికాదు



అనపర్తి నియోజకవర్గంలో చంద్రబాబునాయుడు పర్యటనను అడుగడుగునా అడ్డుకోవడం. కార్యకర్తలపై లాఠీ చార్జ్ చేయడాన్ని నిరసిస్తూ చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు. ప్రధాన కార్యదర్శి ప్రవీణ్. మండల యువత అధ్యక్షులు వినోద్. జిల్లా మహిళా కోఆర్డినేటర్ లంకెల లలిత. రాష్ట్ర మాజీ కార్యదర్శి రమేష్ రెడ్డి. సీనియర్ నాయకులు హరి నాయుడు. మండల మహిళా అధ్యక్షులు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల చర్య దుర్మార్గం

ఆంధ్రప్రదేశ్ లో బి ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం నడుస్తున్నట్లు లేదు... రాజా రెడ్డి. సైకో రాజ్యాంగం నడుస్తున్నట్లు ఉందని పామిడి పట్టణ. మండల టీడీపీ నాయకులు అన్నారు. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి లో వైసీపీ ప్రభుత్వం .పోలీస్‌లు చంద్ర బాబు పర్యటనను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు పామిడి పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిరసనగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.లోకేష్ పాదయాత్రకు వస్తున్న స్పందన చూసి ఓర్వలేక అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అంటూ మండ పడ్డారు. ముందస్తు అనుమతులు ఉన్న చివరి నిమిషంలో అనుమతులు లేవంటూ. చంద్రబాబుని అనపర్తి వెళ్ళనివ్వకుండా పోలీసులు రోడ్డుపై బైఠా యించి కాన్వాయ్ ని అడ్డుకోవడం ఎన్నడులేదని. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఏ స్థాయిలో దిగజారి పోయిందో ప్రజలు గమనించాలని. చంద్రబాబు పట్టు వదలని విక్రమార్కుడిలా కాలినడకన సభ ప్రాంగణంకు వెళ్లి ప్రారంభించగానే విద్యుత్ సరఫరా నిలిపివేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పరమ పవిత్రమైన మహాశివరాత్రి శుభాకాంక్షలు. శివరాత్రి జాగరణ జాగృతం చేస్తుంది. ఉపవాసం ఉపదేశం అందిస్తుంది. ప్రజలకు పరమశివుడి కరుణా కటాక్షాలు లభించి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను.- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## టిడిపి పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

తెలుగుదేశం పార్టీ పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శనివారం కళ్యాణదుర్గం పట్టణంలోని బార్ అసోసియేషన్ సభ్యులను తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, ఆయన తనయుడు మారుతి చౌదరి, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం తగదు: నూకసాని



టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను పోలీసులే అడ్డుకోవడం దుర్మార్గమని టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలులోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతి పోలీసు అధికారి భవిష్యత్తు రోజుల్లో తప్పనిసరిగా సమాధానం చెప్పాల్సి వస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకుడి పర్యటనలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ప్రభుత్వం ఓర్వలేకపోతున్నారన్నారు.

## రేపు పొన్నమండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమం



రాజోలు మండలం పొన్నమండలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉ. 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని, ప్రతీ ఒక్కరూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## శాంతిపురంలో టీడీపీ నిరసన ర్యాలీ

తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సభను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ శాంతిపురంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు కట్టుకుని నిరసన ర్యాలీ చేపట్టారు. సైకో పోవాలి సైకిల్ రావాలి, భారాత రాజ్యాంగాన్ని కాపాడాలి, రాజారెడ్డి రాజ్యాంగం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. అనంతరం అంబేద్కర్ చిత్రానికి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో విశ్వనాథ్, జనార్ధన్, తెలుగు మహిళలు చంద్రకళ, అనసూయ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి ఆందోళనతో కళ్యాణదుర్గంలో ఉద్రిక్తత



కళ్యాణదుర్గంలో తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు అరెస్టు చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భవన్ నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు గంతలు కట్టుకొని అర్థ నగ్నంగా బైఠాయించి రాస్తా రోకో నిర్వహించారు. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది.
పోలీసులు మున్సిపల్ కమీషనర్ ఎంత చెప్పినా వినకపోవడంతో బలవంతంగా ఉమామహేశ్వర నాయుడును పోలీస్ వాహనంలో ఎక్కించి తరలించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ శ్రేణులు కళ్యాణదుర్గం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ప్రభుత్వానికి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
రాస్తారోకో సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ సాక్షాత్తు మాజీ ముఖ్యమంత్రి ప్రధాన ప్రతిపక్ష నేతకు ఏమాత్రం స్వాతంత్రం లేకుండా పోలీసులే తన కాన్వాయ్ కు అడ్డం కూర్చుంటే రాష్ట్రంలో రాజ్యాంగం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పోలీసులు మున్సిపల్ కమీషనర్ తో వాగ్వాదానికి దిగారు. ఎన్నికల కోడ్ ఉందని ధర్నా చేయకూడదని మున్సిపల్ కమీషనర్ తెలపగా పోలీసులే చంద్రబాబునాయుడు కాన్వాయ్ ముందు బయట ఇస్తే అక్కడ నిబంధన వర్తించవా అంటూ ఆయన ప్రశ్నించారు. దీంతో అధికారులు నీళ్ళు నమాల్చిన పరిస్థితి ఏర్పడింది. చేసేదిలేక పోలీసులు బలవంతంగా ఉమామహేశ్వర నాయుడు జీపులోకి తీసుకొని ఊరి బయటకు తీసుకెళ్లి తిరిగి పట్టణ పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అరాచక ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేయాలి



పోలీసులు తీరుపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర జీసీ సెల్ ఆర్బిజి సెక్రెటరీ వి సన్యాసినాయుడు అన్నారు. చంద్రబాబు నాయుడు గారి అనపర్తి నియోజకవర్గ పర్యటన లో పోలీసులు తీరుని ఖండించిన రాష్ట్ర జీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇదేం ఖర్మ మన రాష్టనికి కార్యక్రమంలో భాగంగా అనపర్తి నియోజకవర్గ పర్యటన కు వెళ్తుండగా బలభద్రపురం వద్ద అనుమతి లేదు అని పోలీసులు అడ్డుకోవడం దారుణం. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నారు. చంద్రబాబు రోడ్డుషో కి, బహిరంగ సభ కు పోలీసు శాఖ నుండి ముందుగా అనుమతులు తీసుకున్న కూడా మరలా వచ్చి మీకు అనుమతి ఇచ్చిన ప్రదేశం లో కాకుండా వేరే ప్రాంతంలో నిర్వహించుకోమనడం వైసీపీ ప్రభుత్వం యొక్క పిరికిపంద చర్య.

## చంద్రబాబు కాన్వాయ్ అడ్డుకోవడం చాలా దారుణం

చంద్రబాబు, లోకేశ్ పర్యటనలకు వస్తున్న జనాన్ని చూసి వైసీపీ వెన్నులో వణుకుపుడుతోందని జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షులు రావూరి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. యాత్రలు అడ్డుకునేందుకు పోలీసులతో ప్రభుత్వం కుట్రలు చేయిస్తోందన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణుల నిరసన

ఇదేం ఖర్మ మన రాష్టానికి కార్యక్రమం లో భాగంగా అనపర్తి వెళ్లిన తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ను పోలీసులు అడ్డగించటంపై రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం నిరసన వ్యక్తం చేశాయి. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ఎమ్మెల్యే లు, ఇంచార్జి ల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేడ్కర్ విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరము వారంతా అంబేడ్కర్ విగ్రహాలను వినతిపత్రాలు అందజేశారు. దీంతో యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంట నడుస్తున్న పార్టీ శ్రేణులు సైతం ఈ నిరసన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నాయి.

## టిడిపి ఆధ్వర్యంలో నిరసనలు



అనపర్తిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను పోలీసులు అడ్డుకున్నందుకు నిరసనగా జాతీయ టిడిపి, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఆదేశాల మేరకు శనివారం కొల్లూరు మండలంలో బస్ స్టాండ్ సెంటర్ నుండి అంబెడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ ర్యాలీ టిడిపి మండల అధ్యక్షులు మైనేని మురళి కృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ఎస్ సి సెల్ కార్యనిర్వాహ కార్యదర్శి బూర్రి జగన్, వేమూరు నియోజకవర్గ ఐటీడిపి అధికార ప్రతినిధి యడ్ల శ్రీనివాస్ , కొత్తపల్లి మధు, తుమ్మల బాప్పయ్య, సుంకర శ్రీను, వేములపల్లి మోహన్ కృష్ణ , మల్లంపాటి హరి ప్రసాద్, సింహాద్రి సుబ్బారావు, నూకల వెంకటేశ్వరరావు, నాగల్ల కృష్ణారావు , మున్నంగి విజయ్, ఆలపాటి జేమ్స్, కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**వేమూరులో**

వేమూరు నియోజకవర్గం వేమూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. వేమూరు సెంటర్ నుండి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1930



కె విశ్వనాథ్ జయంతి. పలు ఉత్తమ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఈయనకు ప్రతిష్టాకరమైన దాదాసాహెబ్ ఫాల్కే, పద్మశ్రీ అవార్డుల దక్కాయి.

**మన చంద్రన్న**

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



**కర్షక పరిషత్...**

వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారానికి అన్నగారు ఏర్పాటు చేసిన కర్షక పరిషత్‌కి మొదటి చైర్మన్‌గా 1988 మార్చి 16న నియమితులయ్యారు మన చంద్రన్న

- టి.డి. జనార్దన్

ఆదివారం, 19 ఫిబ్రవరి 2023

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



**సాహసవంతుడు**

భారతదేశం బయట నిర్మించిన తొలి తెలుగు చలనచిత్రంగా అన్న ఎన్.టి.ఆర్. 1978 లో నటించిన "సాహసవంతుడు" చిత్రం చరిత్రలో నిలిచిపోయింది

- టి.డి.జనార్దన్

శతవసంతాల యుగపురుషునికి నీరాజనం

## రాజధాని అమరావతిపై జగన్నాటకం

ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వం రచ్చ చేస్తోంది. ప్రజల మనోభావాలతో ఆటలాడుతూ వారిని అయోమయానికి గురి చేస్తోంది. ప్రభుత్వంలో కీలక నేతల ప్రకటనలతో అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుందనేది అంతు చిక్కడం లేదు. ఇప్పటివరకు మూడు రాజధానులే మా విధానం అంటూ సీఎం జగన్, ఆయనకు తోడుగా కొంతమంది మంత్రులు చెప్పుండగా తాజాగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వారికి చెక్ పెట్టినట్ట యింది. విశాఖే రాజధానిగా ఉంటుందంటూ బుగ్గన పేల్చిన బాంబు జగన్ ప్రభుత్వం అసలు కుట్ర పూరిత ఆలోచన బట్టబయలైంది. విశాఖ ఒకటే రాజధాని, కర్నూలు హైకోర్టు ప్రిన్సిపల్ బెంచ్ మాత్రమే ఉంటుంది. అమరావతిలో ఒక స్పెషల్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని వ్యాఖ్యలతో జగన్ చెప్పున్నట్టుగా మూడు రాజధానులు ఎక్కడ లేవు. కేవలం విశాఖ మాత్రమే రాజధాని కానుంది. ఇప్పటివరకు మూడు ప్రాంతాల అభివృద్ధి నినాదంతో ముందుకెళుతున్న జగన్ ప్రభుత్వానికి, వైసీపీకి బుగ్గన వ్యాఖ్యలు గట్టి దెబ్బ తగిలినట్టు అయింది. రాయలసీమను న్యాయ రాజధాని చేస్తామంటూ ప్రభుత్వం చెప్పే గొప్పలలో డొల్ల తనం వెల్లడించి. అమరావతి ప్రస్తావనే తేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందనడానికి బుగ్గన వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తాయి. దీనిపై అమరావతి ప్రాంత వాసులకు, రాయలసీమ ప్రాంత వాసులు సీఎం జగన్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. రాబోయే ఎన్నికలలో విశాఖ అంటూ ఎన్నికలకు వెళ్లే సత్తా జగన్‌గా ఉందా అని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి. బుగ్గ వ్యాఖ్యలు సంచలనంగా మారడంతో ప్రభుత్వ సలహాదారుడు సజ్జల మీడియా ముందుకు వచ్చి సంజాయిషి ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వైసిపి అధికారంలో వచ్చినప్పటి నుంచి అమరావతిపై నాటకాలకు ఏదో రకంగా తెర దీస్తూనే ఉంది. మూడు రాజధానులని ప్రకటించి రాష్ట్రంలో గందరగోళం సృష్టించింది. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. అమరావతి రైతులు చేస్తున్న ఉద్యమానికి పోటీగా మూడు రాజధానుల పేరిట కృత్రిమ ఉద్యమాన్ని ప్రభుత్వం సృష్టించింది. అమరావతి రాజధాని ప్రాంతం అభివృద్ధిని గాలికి వదిలేసింది. అక్కడక్కడ పూర్తయిన దశకు వచ్చి, కొద్దిపాటి పనులు చేయవలసి ఉన్న వాటిని సైతం పూర్తి చేయలేదు. పైకి మూడు రాజధానులు నినాదం, లోపల మాత్రం విశాఖ ఒక్కటే రాజధానిగా చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ఆలోచనతో స్పష్టం అవుతోంది. రాజధాని వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ దానిని మరిచిపోయి జగన్ విశాఖ రాజధానిగా పాలన సాగిస్తామని వ్యాఖ్యలు చేయడం కోర్టు ధిక్కరణ కిందకు అనుకుంటున్నా జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు కనిపించడం లేదు. జగ మొండిగా పేరు, ప్రతిష్టలు తెచ్చుకున్న జగన్ దాదాపు 100 కేసుల్లో న్యాయస్థానాల తీర్పులను ధిక్కరించి రికార్డుల సొంతం చేసుకున్నాడు.

## జగన్ కాకిలా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు !




డాక్టర్ ఎస్ బి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి

పూర్వం ఒక నగరంలో అహంకారం తలకెక్కిన కాకి ఉండేది. దారిలో వెళ్లే మనుషులను తలపై తన్నేది. ఎవరికీ దొరకకుండా పైకి ఎగిరి చెట్టు కొమ్మపై కూర్చుని అరిచేది. ఇంకా చాలా అతి చేసేది. ఇలా ఉండగా కొన్నాళ్లకు దానికి ఏదో తీవ్రమైన జబ్బు వచ్చింది. రెక్కలు కదల్చలేక పైకి ఎగర లేక సతమతం అయ్యింది. నగరంలోని డాక్టర్లు అందరి వద్దకు వెళ్లినా నయం కాలేదు. ఇక తమ వల్ల కాదని దేవుడే దిక్కని డాక్టర్లు చేతులు ఎత్తేశారు. ఆ దశలో కాకి కష్టాలు చూసిన ఒక పురోహితుడు నగరంలో ఉన్న ఏదో ఒక గుడికి వెళ్లి ప్రదక్షణ చేయమని సలహా ఇచ్చారు. అప్పుడు ఆకాకి గతం గుర్తుకు తెచ్చుకుని తాను కన్ను మిన్ను తెలియకుండా ప్రతి గుడి గోపురం మీద రెట్టలు వేశానని ఏ దేవుడు తనను క్షమించడని వాపోయింది. తనను దేవుడు క్షమించినా ప్రజలు, పూజారులు కొట్టి చంపేస్తారు భయం వ్యక్తం చేసింది. ఇప్పుడు రాష్ట్రంలో విర్రవీగుతున్న సీఎం జగన్ ఎన్నికలు వస్తే కాకిలా కష్టాలు పడక తప్పదు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, చట్టం, ధర్మం లాంటివి పట్టించుకోకుండా అన్ని వర్గాలను అణచి వేస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అడుగడుగునా అవరోధాలు సృష్టిస్తున్నారు. పార్టీ అధినేత శుక్రవారం రాత్రి అనపర్తిలో పర్యటించిన సందర్భంలో వికృతంగా ప్రవర్తించారు. ఆయనను చీకటిలో నడిపించారు. జగన్ సీఎం అయిన తరువాత నాలుగు సంవత్సరాలలో ఎన్నో అరాచకాలు సాగిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. దళితుల మీద దాడులు చేయించారు. బలహీన వర్గాలను అణచి వేశారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులకు ద్రోహం చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని అరాచకాలు సృష్టిస్తున్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టిస్తున్నారు. కోట్ల విలువైన ఇసుక, గ్రానైట్ ,ఎర్ర చందనం అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. భూకబ్జాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయింది. నిత్యావసరాలు, పెట్రోలు, డీసెల్ ఇతర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయి. చిత్తశుద్ధి లేకుండా చెత్తకు కూడా పన్నువేసారు. రాష్ట్రంలో పరిస్థితులు అభివృద్ధి నాస్తి అవస్థలు జాస్తి అన్నట్టు తయారయ్యాయి. స్వంత పార్టీలో అసమ్మతి పెల్లుబుకుతున్నది. మూడు రాజధానులు, వికేంద్రీకరణ విషయంలో మంత్రులు, ముఖ్య నాయకులు పొంతనలేని మాటలు చెపుతున్నారు. ఒకరు మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామంటే, మరొకరు విశాఖపట్నం ఏకైక రాజధాని అంటున్నారు. ఈ అంశం సుప్రీం కోర్టులో ఉందన్న విషయం కూడా మరచి పోయి, జగన్ తన క్యాంపు కార్యాలయాన్ని విశాఖపట్నానికి తరలిస్తానని అంటున్నారు. రాష్ట్రంలో ఏది ఎప్పుడు ఎలా జరుగుతుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ బ్రతకలేక ప్రజలు, ఉద్యోగాల కోసం యువకులు వలసలు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా జగన్ ను ప్రజలు తిరస్కరించే వాతావరణం కనిపిస్తోంది. ఈ దశలో జగన్ పార్టీకి పట్టు మని పాతిక స్థానాలు కూడా రావని ఆ పార్టీ ఎంపి రఘు రామకృష్ణ రాజు జోస్యం చెప్పారు. కాకిలా ఆయన చేసిన తప్పులు ఆయన మెడకు చుట్టు కుంటాయనడంలో సందేహం లేదు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

యావత్ ప్రపంచమంతా శివనామ స్మరణతో మార్మోగే ఈ మహాశివరాత్రి పర్వదినం రాష్ట్ర ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపాలి. జీవకోటి రాసుల సృష్టికర్తగా పిలువబడే శివనాథుని ఆశీస్సులు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండాలి. - నందమూరి బాలకృష్ణ, ఎమ్మెల్యే



## దళితులంటే జగన్‌కి ఎందుకంత చులకన? : అచ్చెన్నాయుడు



వైసీపీ పాలనలో దళితులకు అడుగడుగునా, అన్యాయం, అవమానం జరుగుతోందని టీడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ నేత, మాజీమంత్రి కె.యస్ జవహర్ పట్ల అనపర్తి పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసి ఆయన ఫోన్, పర్సు లాక్కుని నేలపై కూర్చోబెట్టడం దారుణమన్నారు. మాజీ మంత్రిని పోలీస్ స్టేషన్లో నేలపై కూర్చోబెట్టి అవమానిస్తారా? దళితులంటే జగన్‌కి ఎందుకంత చిన్నచూపు ? మీ పాలనలో దళితులు కనీసం కుర్చీపై కూర్చోవడానికి కూడా అర్హులు కాదా ? అనిసూటిగా ప్రశ్నించారు. జగన్ వైసీపీ దళిత నేతల్ని తన ఇంటి గుమ్మం బయట నిల బెడుతున్నారు. టీడీపీ దళిత నేతల్ని పోలీసు స్టేషన్లలో నేలపై కూర్చోబెడుతున్నారన్నారు. ఇది యావత్ దళిత జాతికి అవమానం. జవహర్‌ను అవమానించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జగన్ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గరపడింది: సోమిరెడ్డి



జగన్ ప్రభుత్వానికి పోయేకాలం దగ్గరపడిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... జగ్గంపేట, పెద్దాపురంలో చంద్రబాబు నాయుడు సభలకు వచ్చిన స్పందనను జీర్ణించుకోలేక అనపర్తిలో అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. ప్రభుత్వానికి పోయేకాలం దగ్గరపడే ఇలాంటి అరాచకాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఏపీలో నియంతృత్వ, నిరంకుశ పాలన సాగుతోందని... ఇది చాలా దుర్మార్గమని మాజీ మంత్రి అన్నారు. జగన్, షర్మిల, విజయమ్మ పాదయాత్రలు చేసినా, కార్యక్రమాలు నిర్వహించుకున్నా ఏనాడు అడ్డంకులు కల్పించలేదని గుర్తుచేశారు. రోడ్లపై అడ్డంగా నిలబడి పీకే రాసిచ్చిన పచ్చి అబద్ధాల సొల్లు చెబుతున్నా టీడీపీ హయాంలో పోలీసులు అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. నియంతపాలన సాగిస్తున్న జగన్‌కి ప్రజలే గుణపాఠం చెప్పే రోజు దగ్గరపడిందన్నారు. సీనియర్ నాయకుడు చంద్రబాబును ప్రజలనుద్దేశించి మాట్లాడానివ్వరా... ఏపీలో ప్రజస్వామ్యం చచ్చిందంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు ప్రజాస్వామ్యం కోసం మరో స్వాతంత్ర్య పోరాటం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సోమిరెడ్డి పేర్కొన్నారు.

## ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ప్రభుత్వ నిర్ణయం: గంటా నూకరాజు

ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా, తెలుగు వారు తలదించుకునేలా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పరిపాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజమహేంద్ర వరం పర్యటనలో భాగంగా అనపర్తి దగ్గర పోలీసులు వ్యవహరించిన తీరు హాస్యాస్పదంగా ఉందని గంటా నూకరాజు అన్నారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు చెప్పినట్లే చేస్తే ఇక చట్టాలకు విలువ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎంతో ఉన్నతమైన చదువులు చదువుకొని, ఎంతో విలువలతో కూడిన శిక్షణ పొంది, ప్రజలకు అండగా ఉండవలసిన పోలీసులు ఇలా రాజ్యాంగాన్ని, చట్టాలను ఉల్లంగిస్తే ఇక ఈ రాష్ట్ర భవిష్యత్ ఎలా ఉంటుందని అన్నారు.

## మాజీమంత్రి జవహర్ ను అవమానించిన జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలి: యనమల రామకృష్ణుడు



మాజీ మంత్రి జవహర్‌ను అవమనించిన ముఖ్యమంత్రి జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలి టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొంతమంది పోలీసులు రెచ్చిపోయి ప్రవర్తిస్తున్నారన్నారు. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతూ మానవ హక్కులను హరిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ కక్షలో భాగంగా మాజీ మంత్రి జవహర్‌ను, ఆయన సతీమణి, పిల్లలను పరుష పదజాలంతో దూషించడం పోలీసుల దుశ్చర్యలకు తార్కాణమన్నారు. కనీసం ఓ మాజీ మంత్రి అనికూడా చూడకుండా సిఐ శ్రీనివాస్, డీఎస్పీ భక్తవత్సలం అమానుషంగా ప్రవర్తించడం దారుణమన్నారు. అన్ని రోజులు ఒకలా ఉంటాయని పోలీసులు భ్రమపడుతున్నట్లు ఉన్నారన్నారు. ఈరోజు రేపులా ఉండదు అనే సత్యాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. అధికారం శాశ్వతం కాదు. కుల దురహంకారంతో అధికారాన్ని అడ్డదిడ్డంగా వాడుతున్న జగన్ , ఆయన అండ చూసుకుని పోలీసులు రెచ్చిపోతే ఇబ్బందులు పాలవుతారని హితవు పలికారు. జవహర్‌ని నేలపై కూర్చోబెట్టి అవమానించిన జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలి. పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు నాయడు సభను అడ్డుకోవటం దుర్మార్గం: ఆలపాటి




టీడీపీకి పెరుగుతున్న ప్రజాధరణ చూసి జగన్‌కి ఓటమి భయం పట్టుకుందని టిడిపి నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. టీడీపీకి వస్తున్న ప్రజాధరణ చూసి జగన్ కి ఓటమి భయం పట్టుకుందని, అందుకే టీడీపీ సభల్ని పాదయాత్రలను అడ్డుకుంటున్నారన్నారు. తూ.గో జిల్లా అనపర్తిలో చంద్రబాబు నాయుడు సభను అడ్డుకోవటం దుర్మార్గమన్నారు. సభకు ఉదయం అనుమతి ఇచ్చి సాయంత్రం రద్దు చేయటం ఏమిటని ప్రశ్నించారు. జగన్ చెప్పినట్టు విని పోలీసులు వ్యవస్థకు చెడ్డపేరు తెస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతి పోలీసు అధికారి పేరును డైరీలో నోట్ చేస్తున్నామన్నారు. జగన్ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో జనం విసుగు చెందారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు.

## నాని, వంశీలు ఒళ్లుదగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిది : పట్టాభిరామ్



గుడివాడ కొడాలి నాని, గన్నవరం వంశీలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మంచిదని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హితవు పలికారు. చంద్రబాబు, లోకేశ్‌లు డెవలెప్‌మెంట్ ఆఫ్ నవ్యాంధ్రప్రదేశ్ అయితే సైకో సిఎం డిస్ట్రషన్ ఆఫ్ నవ్యాంధ్రప్రదేశ్ అని ఎద్దేవా చేశారు. తన అవినీతిదాహంతో సృష్టించిన షెల్ కంపెనీల్లో భాగస్వామినిచేసి, భారతిగారిని రోడ్డు మీదకు లాగింది మీ సైకో సిఎంఅని తెలుసుకోవాలని గుడివాడ కొడాలి నాని సమాధానమిచ్చారు. పిల్లసైకో వల్లభనేని వంశీపై పోటీకి లోకేశ్ దాకా ఎందుకు... చంద్రబాబు, లోకేశ్ ఆదేశిస్తే, గన్నవరం నుంచి వంశీపై పోటీకి తాను రెడీ అన్నారు. "జనవరి27న కుప్పంలో ప్రారంభమైన యువగళం పాదయాత్రలో నిత్యం వేలాదిమంది ప్రజలు వారికష్టాలు, బాధలు లోకేశ్‌తో చెప్పుకుంటున్నారు. యువనేత లోకేశ్ కూడా ఒకకుటుంబసభ్యుడిలా వారికిభరోసా కల్పిస్తూ, ధైర్యం చెబుతూ ముందుకెళ్తున్నారన్నారు. లోకేశ్‌కు లభిస్తున్న ప్రజాదరణచూసి ఓర్వలేని సైకోసీఎం జగన్, అడుగడు గునా యువగళం యాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్నా రని మండిపడ్డారు. బులుగుపార్టీలోని కొన్నిపిచ్చి కుక్కలు తాడేపల్లి కొంప స్క్రిప్ట్ చదువుతూ, యువగళం పాదయాత్రపై నోరు పారేసుకుం టున్నాయన్నారు. మీ సైకో డీ.ఎన్.ఏలో చంచల్ గూడ జైల్లో 16నెలలు చిప్పకూడు తింటే, మాపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేశ్ డీ.ఎన్.ఏలో ప్రపంచప్రఖ్యాత స్టాన్ ఫోర్డ్ యూనివర్శిటీ ఉందన్నారు. లోకేశ్ ఐటీమంత్రిగా పనిచేసినప్పుడు, సెల్ కాన్ కంపెనీ, తిరుపతి రేణిగుంట విమానాశ్రయం వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ క్లస్టర్స్ తీసుకొచ్చారన్నారు. అందుకే గొంతెత్తి గర్వంగా చెబుతున్నాం.. లోకేశ్ డీ.ఎన్.ఏ డెవలప్ మెంట్ ఆఫ్ నవ్యాంధ్రఅని అన్నారు. మీ సైకోగాడు ఏంచేస్తున్నాడో చెప్పు గుడివాడ గుట్కానాని. వేలకోట్లు మింగడానికి ఓబుళాపురం గనిని తీసుకొచ్చాడు. లేపాక్షి హబ్ పేరుతో రాయలసీమలోని వేలఎకరాల్ని మింగేశారన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి



విజయనగరం జిల్లా బొబ్బిలి కోటలో టిడిపి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవి రావు పరిచయ సమావేశం జరిగింది. విజయనగరం పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ వేపాడ చిరంజీవి రావు గెలుపునకు ప్రతీ టిడిపి కార్యకర్త, నాయకుడు శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు మాట్లాడుతూ టిడిపి శ్రేణులు మంచి ఆదరణ చూపిస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని చెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



దేశంలోని ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదాను పరిగణలోకి తీసుకోవద్దని ఆర్థిక శాఖ తేల్చి చెప్పింది. అందుకే ఏ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే అంశాన్ని పరిగణలోకి తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

- నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థికశాఖా మంత్రి

# పార్టీ నేతలతో ఉద్ధవ్ చర్చలు

## భవిష్యత్తు కార్యాచరణపై మల్లగుల్లాలు



మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిందే వర్గాన్నే అసలైన శివసేనగా ఎన్నికల సంఘం గుర్తించడంతో భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే పార్టీ నాయకులతో శనివారం సమావేశం ఏర్పాటుచేశారు. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై ఉద్ధవ్ వర్గం భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహంపై మల్ల గుల్లాలు పడుతోంది. ఈసీ నిర్ణయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని కొంతమంది నేతలు సూచించగా, మరికొందరు ఈ అంశంపై ప్రజల్లోకి వెళ్లడం మంచిదని చెప్పారు. షిందే గతేడాది జూన్‌లో ఠాక్రేతో విభేదించి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఏక్నాథ్ షిందే నేతృత్వంలోని వర్గాన్ని నిజమైన శివసేనగా ఎన్నికల సంఘం గుర్తించిన తర్వాత ప్రత్యర్థి శిబిరానికి నేతృత్వం వహిస్తున్న ఉద్ధవ్ థాకరే, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడానికి శనివారం తన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశమయ్యారు. శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) నాయకులు, ఉప నాయకులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, అధికార ప్రతినిధుల సమావేశం మధ్యాహ్నం బాంద్రాలోని సబర్బన్‌లోని థాకరే నివాసం 'మాతోశ్రీలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. 1966లో బాలాసాహెబ్ ఠాక్రే మట్టి పుత్రులకు న్యాయం చేయాలనే సిద్ధాంతంతో స్థాపించిన పార్టీపై ఠాక్రే కుటుంబం పట్టు కోల్పోవడం ఇదే తొలిసారి. కాగా, ఎన్నికల సంఘం నిర్ణయం వల్ల ప్రస్తుతం శివసేనకు కొత్త గుర్తు, కొత్త పతాకంతో ముందుకెళ్లడం మినహా మరో మార్గం లేదని నేషనల్ కాంగ్రెస్ అధినేత శరద్‌పవార్ తన మిత్రపక్షమైన ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి సలహా ఇచ్చారు. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని శివసేన (ఠాక్రే) వర్గానికి చెందిన సంజయ్ రౌత్ తీవ్రంగా తప్పు పట్టారు. అసలు రాజకీయ పార్టీ అంటే నిర్వచనం చెప్పాలని ఎన్నికల సంఘాన్ని అన్ని రాజకీయ పార్టీలు ప్రశ్నించాలని ఆయన సూచించారు. శివసేనను అంతం చేయడమే ఎన్నికల సంఘం లక్ష్యంగా కనిపిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. మహారాష్ట్రలో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## 3.88 కోట్ల ఆభరణాలు దారి దోపిడి

గుజరాత్‌లోని సురేంద్రనగర్ జిల్లాలో ఓ కొరియర్ కంపెనీకి చెందిన డెలివరీ వ్యాన్‌పై దొంగల ముఠా డ్రైవర్‌పై దాడి చేసి రూ.3.88 కోట్ల విలువైన వెండి, ఇమిటేషన్ ఆభరణాలను దోచుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసు అధికారి శనివారం తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి రాజ్‌కోట్-అహ్మదాబాద్ హైవేపై సైలా టౌన్ సమీపంలో దుండగులు మూడు కార్లలో వచ్చి వ్యాన్‌ను అడ్డగించారని పోలీసు సూపరింటెండెంట్ హరేష్ దుదత్ తెలిపారు. 3.88 కోట్ల విలువైన ఆభరణాలను దోచుకుని దుండగులు తమ వాహనాల్లో పరారయ్యారు. నిందితులను పట్టుకునేందుకు 15 బృందాలను ఏర్పాటు చేశామని దుదత్ తెలిపారు. దేశంలోని ఇతర నగరాలకు పంపేందుకు ఆభరణాల సరుకును అహ్మదాబాద్ విమానాశ్రయానికి పంపుతున్నట్లు రాజ్‌కోట్‌కు చెందిన కొరియర్ కంపెనీ అధికారి ఒకరు తెలిపారు.

## ఉమాభారతి డిమాండ్‌పై ఎంపీలో కొత్త లిక్కర్ పాలసీ

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు ఉమాభారతి 'నియంత్రిత మద్యం పాలసీ' కోసం డిమాండ్ చేయడంతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఈ రంగానికి కొత్త ఫ్రేమ్‌వర్క్‌పై సిఫార్సుల ను సమర్పించడానికి క్యాబినెట్ కమిటీని ఏర్పాటు చేసినట్లు శనివారం ఒక అధికారి తెలిపారు. .జనవరి 31న కొత్త విధానాన్ని ప్రకటించాల్సి ఉంది. అయితే ఉమాభారతి డిమాండ్ల కారణంగా ఆలస్యమైంది.

## మనీష్ సిసోడియాకు మళ్లీ సిబిఐ పిలుపు

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జిషీటు దాఖలు చేసిన దాదాపు మూడు నెలల తర్వాత ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను ఆదివారం విచారణకు  రావలసినదిగా సీబీఐ కోరింది. సిసోడియాతో పాటు ఇతర అనుమానితులపై విచారణ ఇంకా కొనసాగుతున్నందున చార్జిషీట్‌లో నిందితుడిగా పేరు పెట్టలేదని అధికారులు తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సిసోడియా ఎక్సైజ్ శాఖ బాధ్యతలు కూడా నిర్వర్తించారు. గతేడాది అక్టోబర్ 17న ఈ కేసుకు సంబంధించి ఆయన ఇల్లు, బ్యాంకు లాకర్లలో కూడా సోదాలు జరిగాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 రూపకల్పన, అమలులో మనీలాండరింగ్, స్కామ్ కు సంబంధించిన కేసులో తదుపరి దర్యాప్తు ఇంకా పురోగతిలో ఉందని ఒక అధికారి తెలిపారు.

## కడుపు నొప్పంటూ వచ్చి ముగ్గురు పిల్లల్ని ప్రసవించి...!

మధ్యప్రదేశ్ పిప్లియా గోలి గ్రామానికి చెందిన అనే మహిళకు శుక్రవారం సాయంత్రం కడుపు నొప్పి రావడంతో తొలుత గోహర్‌గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. జ్యోతి బాయి (24)అనే మహిళ మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లాలోని ఆసుపత్రికి తీసుకువెళుతుండగా అంబులెన్స్‌లో ముగ్గురు మగ శిశు వులకు జన్మనిచ్చిందని అధికారి తెలిపారు. పిప్లియా గోలి గ్రామానికి చెందిన జ్యోతి బాయికి శుక్రవారం సాయంత్రం కడుపునొప్పి రావడం తో తొలుత గోహర్‌గంజ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అయితే, ఆమె పరిస్థితి క్షీణించడం తో ఆరోగ్య కేంద్రం ఆమెను ప్రభుత్వ 108 అంబులెన్స్ సేవ ద్వారా భోపాల్‌లోని ప్రభుత్వ సుల్తానియా ఆసుపత్రికి పంపినట్లు అధికారి తెలిపారు. అంబులెన్స్‌లో ఉన్న మహిళతో పాటు వచ్చిన డాక్టర్ సందీప్ మారన్, ప్రయాణ సమయంలో ఆమెకు ప్రసవవేదన వచ్చిందని, రాష్ట్ర రాజధానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండిదీప్ సమీపంలో ముగ్గురికి జన్మనిచ్చిందని చెప్పారు. తల్లి, ఆమె ముగ్గురు నవజాత శిశువులను సుల్తానియా ఆసుపత్రికి తరలించామని, అందరూ ఆరోగ్యంగా ఉన్నారని, వైద్యులు పర్యవేక్షిస్తున్నారని మారన్ చెప్పారు.

## 75 కోట్ల విలువైన స్కాలర్‌షిప్స్ స్వాహా

ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని విద్యా సంస్థలు ఆర్థికంగా వెనుకబడిన, మైనారిటీ వర్గాలు, వికలాంగ విద్యార్థులకుద్దేశించిన 75 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ నిధులను దుర్వినియోగం చేశాయని ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడి) కనుగొంది. ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లోని 22 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థలు పోస్ట్ మెట్రిక్యులేషన్ స్కాలర్‌షిప్‌లను "మోసపూరిత" విధానంలో స్కాలర్ షిప్పులు పొందారని తేలింది. రాష్ట్ర విజిలెన్స్ బ్యూరో మనీ లాండరింగ్‌పై ఫిర్యాదు చేసింది.

## భారత్ చేరుకున్న దక్షిణాఫ్రికా చిరుతలు

దక్షిణాఫ్రికా నుంచి 12 చిరుతలను తీసుకొస్తున్న భారత వైమానిక దళం (ఐఏఎఫ్) హెలికాప్టర్లు శనివారం మధ్యప్రదేశ్‌లోని షియోపూర్ జిల్లాలోని కునో నేషనల్ పార్క్ (కేఎన్‌పీ)లో దిగాయి. దక్షిణాఫ్రికా నుంచి మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ నగరానికి ఉదయం 10 గంటలకు ఐఏఎఫ్ విమానంలో తరలించారు. అక్కడ నుంచి వాటిని కేఎన్‌పీకి తీసుకొచ్చారు. ఈ చిరుతల్లో ఏడు మగవి, ఐదు ఆడవి ఉన్నాయి. విదేశాల నుంచి ఇలా చిరుతలను తరలించుకురావడం ఇది రెండోసారి. నమీబియా నుంచి గత సంవత్సరం సెప్టెంబర్ 17న ఎనిమిది చిరుతలను కేఎన్‌పీలోకి ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు.

## ఇటానగర్‌లో మొబైల్, ఇంటర్నెట్లకు తాత్కాలిక బ్రేక్

అరుణాచల్‌ప్రదేశ్ రాజధాని ఇటానగర్‌లో మొబైల్, ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) అభ్యర్థన మేరకు రాజధాని ప్రాంతంలో ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.
అరుణాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (హోమ్) జారీ చేసిన 'ఆర్డర్', "భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) ఇటానగర్ క్యాపిటల్ రీజియన్‌లోని అన్ని ఇతర ప్రైవేట్ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ల మొబైల్ ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేయాలని పేర్కొంది.
పబ్లిక్ ఎమర్జెన్సీ/సెక్యూరిటీ."
శుక్రవారం సాయంత్రం 6 గంటల నుండి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు తాత్కాలికంగా నిలిపివేయబడింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ఆ బెలూన్ నిఘా కోసమే చైనా ఉపయోగించింది. దాన్ని కూల్చివేతపై క్షమాపణ చెప్పే ఉద్దేశమే లేదు. స్వదేశీ ప్రజల ప్రయోజనాలు, భద్రతకే మేము తొలి ప్రాధాన్యత ఇస్తాం.

– జోబైడెన్, అమెరికా అధ్యక్షుడు



# తైవాన్‌కు చేరుకున్న చైనా అధికారబృందం

## మూడేళ్ల తరువాత మొదటి సాంస్కృతిక పర్యటన

తైపీ: కోవిడ్-19 మహమ్మారి ప్రారంభమైనప్పటి నుంచి తైవాన్ జలసంధి అంతటా సైనిక ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో చైనా అధికారుల బృందం తైవాన్ పర్యటనకు రావడం విశేషం. కాకపోతే ఈ పర్యటన రెండు దేశాల మధ్య ఉన్న వివాదాల పరిష్కారం కోసం కాకుండా సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడానికి చైనా అధికారుల బృందం మూడు సంవత్సరాల అనంతరం తొలి పర్యటనకు శనివారం తైవాన్ చేరుకుంది. తైవాన్ ప్రభుత్వం ఆహ్వానం మేరకు తైపీలో జరిగే లాంతర్ ఫెస్టివల్‌కు హాజరయ్యేందుకు చైనా తైవాన్ వ్యవహారాల కార్యాలయానికి చెందిన షాంఘై కార్యాలయం డిప్యూటీ హెడ్ లియు జియాడాంగ్ నేతృత్వంలోని ఆరుగురు అధికారుల పర్యటనను తైవాన్ ప్రభుత్వం ఈ వారం అనుమతించింది.



తైపీ డౌన్‌టౌన్ సాంగ్‌షాన్ విమానాశ్రయానికి చేరుకున్న లియు, విలేకరుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. ఆయన బృందాన్ని భారీ భద్రతతో వ్యాన్‌లో తరలించారు.

దాదాపు డజను మంది తైవాన్ అనుకూల మద్దతుదారులతో కూడిన ఒక చిన్న సమూహం విమానాశ్రయం వెలుపల 'తైవాన్, చైనా, ప్రత్యేక దేశాలు, చైనీస్ ప్రజలు, గెట్ అవుట్' అని అరుస్తూ విమానాశ్రయం వెలుపల నిరసన తెలిపారు. విమానాశ్రయ రహదారిపై చైనా అనుకూల మద్దతుదారులు స్వాగతం పలికారు. స్వాతంత్ర్య అనుకూల తైవాన్ రిపబ్లిక్ ఆఫీస్ అధిపతి చిల్లీ చెన్ రాయిటర్స్‌తో మాట్లాడుతూ తైవాన్ ప్రజలు చాలా ఆతిథ్యమిస్తారంటూ సందర్శకులను స్వాగతించారు. అయితే వారు ప్రజాస్వామ్య ద్వీపంలో చైనా విధానాలను నెట్టడానికి వస్తున్నారని ఆందోళన తైవాన్ ప్రజల్లో ఉంది. 'చైనా చేసే ప్రతి పని రాజకీయాలతో కూడుకునే ఉంటుంది. వారి లక్ష్యం ఖచ్చితంగా యునైటెడ్ ఫ్రంట్' అని చెన్ జోడించారు. కమ్యూనిస్టులు కానివారిని, తైవాన్ ప్రజలను ప్రత్యేకించి సహకరించాలనే చైనా విధానం పేరును ప్రస్తావిస్తూ, ఈ సందర్శన రెండు దేశాల మధ్య ఆరోగ్యకరమైన, క్రమబద్ధమైన మార్పిడికి దోహదపడగలదని ఆశాభావం వ్యక్తంచేశారు. 2016లో సాయ్ ఇంగ్-వెన్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి చైనాతో మాట్లాడటానికి తైవాన్ నిరాకరించింది.

## ఇక అమెజాన్‌లో వారానికి మూడురోజులు ఆఫీస్ ఇన్ వర్క్




న్యూయార్క్ : అమెజాన్ తన కార్పొరేట్ ఉద్యోగులు వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయానికి తిరిగి రావాల్సి ఉంటుంది. అమెజాన్ సీఈఓ ఆండీ జాస్సీ సిబ్బందికి మెమోలో శుక్రవారం పాలసీని ప్రకటించారు. తమ బృందాలు ఎలా పనిచేస్తున్నాయో గుర్తించడానికి టీమ్ లీడర్లకు అనుమతించడంపై ఈ విధానం మార్పును సూచిస్తుందని అన్నారు. ఈ నూతన విధానం మే నెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తున్నారు. కోవిడ్-19 మహమ్మారి వర్చువల్‌గా పనిచేయమని బలవంతం చేసిన తర్వాత చాలా కంపెనీలు తమ ఉద్యోగులను తిరిగి కార్యాలయానికి పిలుస్తున్నాయి. కార్పొరేట్ ఉద్యోగులు వారానికి మూడు రోజులు ఆఫీసు నుంచి పనిచేయాలని గత నెలలో స్టార్‌బక్స్ ప్లాన్ చేసింది. మార్చి నుంచి వారానికి నాలుగు రోజులు ఆఫీసుకు రావాలసి ఉంటుందని డిస్నీ పేర్కొంది.

అలాగే రోజువారీగా ఆఫీసుకు రావలిసి ఉంటుందని, అందుకు తగిన విధంగా ప్లాన్ చేసుకోవాలని టెక్ ఉద్యోగులకు వాల్‌మార్ట్ సూచించింది. మహమ్మారి సమయంలో పనితీరును పరిశీలించిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నామని అమెజాన్ సీఈఓ జాస్సీ తన మెమోలో తెలిపారు. ఇతర విషయాలతోపాటు సీనియర్ లీడర్‌షిప్ టీమ్ సిబ్బంది ఎలా పనిచేశారో పరిశీలించామని, ఇతర కంపెనీల్లోని నాయకులతో ఎలా మాట్లాడుతున్నారో తెలుసుకున్నామని ఆయన అన్నారు.

## వచ్చేవారం నుంచి పాక్‌లో ఇమ్రాన్ జైల్‌భరో



ఇస్లామాబాద్: వచ్చే బుధవారం లాహోర్ నుంచి "జైల్ భరో" ఉద్యమం ప్రారంభమవుతుందని పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) చైర్మన్ ఇమ్రాన్ ఖాన్ ప్రకటించారు. తన పార్టీ నాయకులు, మిత్రులపై మం చేపటడుతున్నట్లు ఆయన తెలిపారు. పోలీసులు ముల్తాన్‌లోని పీటీఐ కార్యకర్తల ఇళ్లలోకి ప్రవేశించారని, అలాంటి బెదిరింపు వ్యూహాలతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన విమర్శించారు.

## ఈ శతాబ్దం ఇండో-అమెరికా భాగస్వామ్య నిర్వచనం

వాషింగ్టన్: 21వ శతాబ్దానికి భారతదేశం, అమెరికా మధ్య బంధం 'నిర్వచించే భాగస్వామ్య'మని అమెరికా మాజీ రాయబారి రిచర్డ్ వర్మ చట్టసభ సభ్యులకు చెప్పారు. న్యూఢిల్లీకి తదుపరి రాయబారిని ధ్రువీకరించాలని సెనేట్‌ను కోరారు. ఇండో-అమెరికా సంబంధాలను మరింతగా బలోపేతం చేయడానికి బలమైన న్యాయవాది. పౌర అణు ఒప్పందాన్ని కాంగ్రెస్ ఆమోదించడంలో వర్మ కీలక పాత్ర పోషించారు. 2014-17లో భారత్‌లో అమెరికా రాయబారిగా ఉన్నారు. ఆ పదవిని నిర్వహించిన మొట్టమొదటి భారతీయ-అమెరికన్ ఆయనే!

## కరాచీలో ఐదుగురు తాలిబన్ల హతం

కరాచీ: కరాచీ పోలీసు చీఫ్ హెడ్ ఆఫీస్ భవనంపై జరిగిన దాడి నేపథ్యంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో ఐదుగురు తాలాఇబనఠ తాలిబన్లు హతమయ్యారు. పోలీసు చీఫ్ హెడ్ ఆఫీస్‌పై భద్రతా బలగాలు తిరిగి నియంత్రణ సాధించాయి. దేశంలో అత్యధిక జనాభా కలిగిన నగరంలో తీవ్రవాదుల సంచారం పెరుగుతోంది. ఐదు అంతస్థుల భవనాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు దాదాపు నాలుగు గంటలపాటు సాగిన ఆపరేషన్ శు క్రవారం రాత్రి 10.50 గంటలకు నాటకీయంగా ముగిసింది. ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్లు, ఒక రేంజర్ సిబ్బంది, ఒక పౌరుడు కూడా ఎదురు కాల్పుల్లో మరణించారు. ఈ ఆపరేషన్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమైనట్లు సీనియర్ భద్రతా వర్గాలు తెలిపాయి.

## ఫుట్‌బాల్ గేమ్‌కు కుమార్తెతో కిమ్ జోంగ్ ఉన్



సియోల్: ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్‌ఉన్ నెమ్మది నెమ్మదిగా తన కుమార్తెను వారసురాలిగా ప్రకటించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకే ఆమెను వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే సమయంలో తన వెంట తీసుకొస్తున్నారు. ఇటీవల సైనిక పాటవ ప్రదర్శనలోనూ ఆమెను వెంటబెట్టుకొచ్చారు. ఇప్పుడు శుక్రవారం తన తండ్రి కిమ్ జోంగ్-ఇల్ జయంతిని పురస్కరించుకుని కుమార్తెతో కలిసి ఫుట్‌బాల్ మ్యాచ్‌కు హాజరయ్యారు. ఈ విషయాన్ని జాతీయ మీడియా శనివారం తెలియజేసింది. ఉత్తర అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ప్రకారం, ఈ సంవత్సరం గురువారం ప్రారంభమైన రెండు రోజుల జాతీయ సెలవు దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం క్యాబినెట్ అధికారులు, జాతీయ రక్షణ మంత్రిత్వ శాఖ మధ్య జరిగిన మ్యాచ్‌ను జు-ఏ అని పిలిచే కిమ్, ఆయన కుమార్తె వీక్షించారు. ఇది కిమ్ కుమార్తె ఆరవ బహిరంగ ప్రదర్శన. సైనికేతర కార్యక్రమంలో ఆమె మొదటిదని యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. సమాచారంలో ఎక్కడా ఆమె పేరు ప్రస్తావించలేదు. కిమ్ ప్రియమైన కుమార్తె అని మాత్రమే చెప్పారు.

## ఆస్ట్రేలియా ప్రధానితో జైశంకర్ భేటీ



మెల్‌బోర్న్: భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ శనివారం ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆర్థిక అవకాశాలు, ప్రజల మధ్య సంబంధాలు, క్రికెట్ సహా అనేక విషయాలపై చర్చలు జరిపారు. ఫిజీ నుంచి ఇక్కడికి చేరుకున్న జైశంకర్ ఆస్ట్రేలియా ప్రధానికి ప్రధాని నరేంద్ర మోదీ తరఫున వ్యక్తిగత శుభాకాంక్షలు అందజేశారు. "ఈరోజు ఉదయం సిడ్నీలోని కిర్రిబిల్లి హౌస్‌లో ఆస్ట్రేలియా ప్రధానిని కలవడం ఆనందంగా ఉంది. మోదీ తరఫున వ్యక్తిగత శుభాకాంక్షలు తెలియజేశాను. మా చర్చలు వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించాయని ట్వీట్ చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## పర్యాటకం.. సంస్కృతి



ప్రయాణాలకు వెళ్లాలనుకున్నప్పుడు వచ్చే పెద్ద సందేహం ఎక్కడికి వెళ్లాలి? ఇది నిర్ణయించుకున్న తరువాత హాస్టల్స్, హోటల్స్‌లో మీ బసను ముందే బుక్ చేసుకోవడం ద్వారా ఎలాంటి చింతలేని ప్రయాణాన్ని ఆస్వాదించవచ్చు.

# ప్రకృతి అందాల నిలయం భైరవకోన ఆలయం





ఎత్తైనకొండలు, ఎటు చూసినా పచ్చదనం, ఒంపులు తిరిగిన వాలు లోయలు, గలగలా పారే జలపాతాలు, వీటికీ తోడు పల్లవుల శిల్పకళా నైపుణ్యం. చరిత్రకు అందని ఎన్నో రహస్యాలతో కూడిన శివాలయం. ఇవన్నీ కలిపి ఒకేచోట ఉండే ప్రాంతమే ప్రకాశం జిల్లాలోని భైరవకోన. ఇన్ని అందాలు ఒకే చోట ఉన్నాయని తెలిస్తే ఎవరికి అయినా అలాంటి చోట ఒక్కరోజైనా గడపాలని, అలాంటి ప్రదేశంలో విహరించాలనీ అనిపిస్తుంది. అక్కడి అందాలను చూడటానికి రెండు కళ్లూ చాలవంటే అతిశయోక్తి కాదు. భైరవ కోన ప్రకాశం జిల్లా చంద్రశేఖరపురం మండలంలోని అంబవరం కొత్తపల్లి గ్రామానికి 5 కి.మీ. దూరంలో ఉన్న 9వ శతాబ్దానికి చెందిన శైవపుణ్యక్షేత్రం. ఇక్కడ ఒకే కొండలో మలిచిన ఎనిమిది శివాలయాలున్నాయి. వీటిలో ఏడు దేవాలయాలు తూర్పుముఖంగా, ఒక్కటి మాత్రం ఉత్తరముఖంగా చెక్కబడ్డాయి. వీటన్నింటిలోనూ గర్భాలయాలూ, వరండాలూ స్తంభాలూ అన్నీ ఒకే కొండ రాయితోనే మలచగలగడం విశేషం. శివలింగాలను మాత్రమే నల్లరాయి (గ్రానైట్) శిలలను చెక్కి ప్రతిష్ఠించారు. కావలికి పశ్చిమాన సుమారు 123 కిమీ, పామూరు నుండి 35కిమీ చంద్రశేఖరపురం నుండి 23 కిమీ, సీతారాంపురం నుండి 15 కిమీ దూరంలో కొత్తపల్లి కొండలలో భైరవకోన వుంది. ఉదయగిరి, పామూరు, చంద్రశేఖరపురం లనుండి సీతారాంపురంకు లేక అంబవరం కొత్తపల్లి కి బస్సు సౌకర్యంవుంది. సీతారాంపురం నుండి భైరవకోన అంబవరం కొత్తపల్లి మీదుగా ఆటోలు, కారులలో చేరుకోవచ్చు. సమీపం రైలు కేంద్రం 140 కిమీ దూరంలోని ఒంగోలు దాదాపు 1,000 - 1,500 భక్తులు ప్రతిదినం ఈ గుహాలయాలను సందర్శిస్తారు. కార్తీకమాసంలో పౌర్ణమి రోజు 40,000 నుండి 50,000 భక్తులు సందర్శిస్తారు. భైరవకోనలోని మరో విశేషం అందాల జలపాతం. ఎత్తైన కొండలపై ఉన్న లింగాల దొరువు నుంచి ప్రవహించి 200మీటర్ల ఎత్తునుంచి పడుతూ ఇక్కడకు వచ్చే యాత్రికులకు కనువిందు చేస్తోంది.

కళలు



## ఆదివాసీల ఆనంద నృత్యం.. కొమ్ము-డోలు

గిరిజనుల్లో ప్రత్యేకించి కోయ జాతివారు మాత్రమే కొమ్ము - డోలు నృత్యం ఆడతారు. తలపై గొర్రె గేదె కొమ్ములు తగిలించుకొని మెడల్లో పెద్దడోలు వేసుకుని ఆడే ఈ ఆటకు 'కొమ్ము-డోలు' ఆట అని పేరు సార్థకమైంది. దీని పేరులో 'ఆట' అనే శబ్ధం ఉన్నా దీన్ని ఒక నృత్యంగా చెప్పవచ్చు. ఎందుకంటే కోయజాతి స్త్రీలు చిన్నాపెద్దా, ముదుసలి, అనే తారతమ్యం లేకుండా ఒకరిచేతులు ఒకరు పట్టుకొని దండకట్టి 'రేల' అనే పదంతో విన్యాసాలు చేస్తుండగా, మగవారు గొన్లు తొడిగి తలపై కొమ్ములు తగిలించుకొని అవి నిలబడేటట్లు తలపాగా చుట్టి వెనుక భాగాన తోకలా వేలాడేటట్లు కడతారు. మెడలో తగిలించుకున్న డోలు చాలా పెద్దదిగా ఉంటుంది. డోలునకు వాడే చర్మం మేక చర్మం. ఒకవైపు పుల్లతోను మరొకవైపు చేతితోను ఈ వాద్యాన్ని వాయిస్తారు. ఇలా గెంతుతూ వాయిస్తూ ఉంటే ఆ వాద్యానికి అనుగుణంగా లయబద్ధంగా స్త్రీలు నాట్యం చేస్తారు.

## కలంకారికి ప్రాణం పోస్తున్నారు



ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లాలో మారుమూల పల్లె మాధవమాల గ్రామం. ఇక్కడ చేతివృత్తులతో బ్రతికే కుటుంబాలే ఎక్కువ. ఇక్కడి మహిళలు కలంకారికి ప్రాణం పోస్తున్నారు. మగువలు మగవారితో సమానమే అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. పురుషులకు సమానంగా సంపాదిస్తూ, తోటి మహిళామణులకి ఆదర్శంగా నిలుస్తున్నారు. చేతివృత్తుల నైపుణ్యాభివృద్ధి సంస్థ, రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ గ్రామంలో కలంకారీ వృత్తిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు శ్రీకాళహస్తికి చెందిన కలంకారి వస్త్ర వ్యాపారి సహకారం అందించారు. నైపుణ్యం ప్రదర్శించిన 20 మందికి పైగా మహిళలు ప్రస్తుతం కలంకారిపై ఆధారపడి జీనోపాధి పొందుతున్నారు. అంతేకాకుండా ఆర్థికంగా రోజురోజుకి అభివృద్ధి సాధిస్తున్నారు. వీరేకాకుండా తమ గ్రామం చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని మహిళలకు కలంకారి కళపై శిక్షణ ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



"ఆర్ఆర్ఆర్‌లో రామ్ పాత్రను జేమ్స్ కామెరూన్ సర్ ప్రస్తావిస్తూ మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉంది. గ్లోబల్ ఐకాన్, సినిమాటిక్ జీనియస్ అయిన ఆయన అభిప్రాయం ముందు ఆస్కార్ కూడా చిన్నదే." - చిరంజీవి





## 30

కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఎన్టీఆర్ 30 సినిమాలో తమిళ స్టార్ హీరో విక్రమ్ నటిస్తున్నట్లు వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది.

## టిల్లుస్క్వేర్‌లో హీరోయిన్‌గా అనుపమ ఫిక్స్

టిల్లుస్క్వేర్‌లో టిల్లుగాడికి జోడీగా శ్రీలీల, మడోన్నా సెబాస్టియన్, మీనాక్షి చౌదరి వంటి పేర్లు వినిపించినా మొదట అనుకున్న అనుపమనే హీరోయిన్‌గా ఫిక్స్ చేశారు. సిద్ధూ జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. గతేడాది ఓ మోస్తరు అంచనాలతో రిలీజై బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయం సాధించిన 'డీజే టిల్లు'కు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. కాగా శనివారం అనుపమ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమాలోని ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అనుపమ నోస్ పిన్ పెట్టుకుని చబ్బగా కనిపిస్తుంది. వీలైనంత త్వరగా షూటింగ్ పూర్తి చేసి సమ్మర్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



## గిల్డ్ సభ్యుల మాఫియా వల్ల ప్రమాదంలో చిత్ర పరిశ్రమ: సి.కళ్యాణ్

నిర్మాతల మండలిలోని గిల్డ్ సభ్యుల మాఫియా వల్ల చిత్ర పరిశ్రమ ప్రమాదంలో పడబోతుందని నిర్మాతల మండలి మాజీ అధ్యక్షుడు సి.కళ్యాణ్ ఆరోపించారు. చిన్న సినిమాలను అణగదొక్కుతూ పరిశ్రమను నాశనం చేస్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆదివారం నిర్మాతల మండలి నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరుగబోతున్న వేళ.. మీడియా ముందుకొచ్చిన సి.కళ్యాణ్, గిల్డ్ పేరుతో 27 మంది నిర్మాతలు పరిశ్రమను ఎలా దోపిడి చేస్తున్నారో వివరించారు. నిర్మాతల మండలి సభ్యుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎల్ఎల్‌పిని తప్పుదోవ పట్టించి, వాణిజ్య ప్రకటనలు, అవార్డుల పేరుతో డబ్బు దోచుకుంటున్నారని కళ్యాణ్ ఆరోపించారు.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా 3వ టెస్ట్ మ్యాచ్ మార్చి ఒకటో తేదీ నుంచి జరగనుంది.



## టెస్టు క్రికెట్‌లో ప్రపంచ రికార్డు సృష్టించిన బెన్ స్టోక్స్

ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్, ఆ జట్టు టెస్ట్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అతడు రెండు సిక్సర్లు బాది మెక్‌కల్లమ్ (107) పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు. ప్రస్తుతం స్టోక్స్ (109) సిక్సలతో అగ్రస్థానంలో ఉండగా.. మెక్‌కల్లమ్ (107), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (100) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ జాబితాలో టాప్-10లో భారత్ నుంచి వీరేంద్ర సెహ్వాగ్ (91) ఒక్కడే ఉన్నాడు.

### నేటి మ్యాచ్‌లు

పాకిస్థాన్ ఉమెన్ x వెస్టిండీస్ ఉమెన్
(సా.6.30 నుంచి)

# మార్చి 31 నుంచి ఐపీఎల్




ఐపీఎల్-16వ సీజన్‌కు ముహూర్తం ఖరారైంది. మార్చి 31న ఈ మెగా టీ20 లీగ్ ఆరంభం కాబోతోంది. అహ్మదాబాద్‌లో జరిగే తొలి మ్యాచ్‌లో హార్దిక్ పాండ్య కెప్టెన్సీలోని డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్.. నాలుగుసార్లు ఛాంపియన్ ధోని సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఢీకొంటుంది. మూడేళ్ల తర్వాత ఇంటా, బయట విధానంలో జరగనున్న ఈ సీజన్‌లో మొత్తం 12 వేదికల్లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. గ్రూప్-ఎ: ముంబయి, కోల్‌కతా, రాజస్థాన్, ఢిల్లీ, లఖ్‌నవూ గ్రూప్-బి: చెన్నై, బెంగళూరు, గుజరాత్, పంజాబ్, హైదరాబాద్. 59 రోజుల పాటు జరిగే 16వ సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ దశలో జరిగే 70 మ్యాచ్‌ల షెడ్యూల్‌ను బీసీసీఐ వెల్లడించింది. ఈసారి లీగ్‌లో మొత్తం 18 రోజులు రెండేసి మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. అన్నీ శని ఆదివారాల్లో జరగనున్నాయి. మధ్యాహ్నం 3.30కు ఒక మ్యాచ్.. రాత్రి 7.30కు ఇంకో మ్యాచ్ ఆంభమవుతుంది. ఒకప్పటిలానే ఈసారి ఇంట-బయట పద్ధతిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ప్రతి జట్టు ఇంట ఏడు, బయట ఏడు లీగ్ మ్యాచ్‌లు ఆడుతుంది. 10 రెగ్యులర్ వేదికలు ముంబయి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లఖ్‌నవూ, అహ్మద్‌బాద్, ఢిల్లీ, జైపూర్, మొహాలీ కాక గువాహటి, ధర్మశాల కూడా కొన్ని మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ముంబయి-చెన్నై మధ్య మే 6న చెన్నైలో జరిగే మ్యాచ్ ఐపీఎల్ చరిత్రలో 1000వది.

ఫైనల్: మే 28న ఫైనల్ నిర్వహిస్తారు. ప్లేఆఫ్స్, ఫైనల్ వేదికలను ఇంకా ప్రకటించలేదు.

# వైసీపీని వణికిస్తున్న 'చంద్రాస్త్రం'

(మొదటిపేజి తరువాయి)
చంద్రబాబు ప్రయోగించిన సహాయ నిరాకరణ అస్త్రం అధికార పార్టీ వైపు శరవేగంగా దూసుకెళ్తోంది. రాష్ట్రంలో ప్రస్తుతం చోటుచేసుకున్న పరిణామాలు స్వాతంత్ర్య సంగ్రామం నాటి పరిస్థితులను తలపిస్తున్నాయి. అప్పటి బ్రిటిష్ చట్టాలకు వ్యతిరేకంగా మహాత్మాగాంధి శాంతియుత అహింసామార్గంలో సహాయనిరాకరణ ప్రారంభించారు. చంద్రబాబు నేటి ప్రభుత్వ, పోలీసు చట్టాలకు వ్యతిరేకంగా అదే మార్గాన్ని ఎంచుకున్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం అనేది 1920వ సంవత్సరం సెప్టెంబరు 4 వ తేదీన మహాత్మాగాంధి ప్రారంభించారు. బ్రిటిష్ పాలకులపట్ల ప్రజలలో చైతన్యం, రాజకీయ స్ఫూర్తి రగల్చటానికి ఆ ఉద్యమం దోహదపడింది. బ్రిటిష్ పాలన విముక్తికి సహాయనిరాకరణ ఉద్యమం ఎంతగానో తోడ్పడిందని చెప్పవచ్చు. 1919 నాటి రౌలత్ చట్టం రాజద్రోహ విచారణల పేరుతో రాజకీయ ఖైదీల హక్కులను హరించింది.అదే విధంగా ప్రస్తుతం ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబరు 1 ద్వారా రాజకీయ నాయకులతో పాటు ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరించేదిగా వున్నట్టు ఇటీవలి చోటుచేసుకున్న సంఘటనలు రుజావుచేస్తున్నాయి. ఈ జీవో కు సైతం నాటి బ్రిటిష్ చట్టాలే ప్రేరణకావటం విశేషం. సరిగ్గా చంద్రబాబు సైతం అదే అస్త్రాన్ని నేటి పాలకులపై ప్రయోగించారు. అప్పట్లో మహాత్మా గాంధీ " సైతాను ప్రభుత్వానికి సహకరిస్తే పాపం అని ప్రకటించారు." చంద్రబాబు సైతం ఇది సైకో ప్రభుత్వమని పదేపదే ప్రజానీకాన్ని చైతన్య పరుస్తూనే వున్నారు.

**అనపర్తి మార్చ్**

స్వాతంత్రోద్యమ కాలంలో మహాత్మాగాంధి నిర్వహించిన ' దండి మార్చ్ ' ను చంద్రబాబు ఆదర్శంగా తీసుకున్నారు. 1930 వ సంవత్సరం మార్చి 12 వ తేదీన సబర్మతి నుంచి దండి వరకు 24 రోజులపాటు మహాత్మాగాంధి దండిమార్చ్ నిర్వహించారు. కొద్దిమంది వాలంటీర్లతో ప్రారంభించిన దండి మార్చ్ వేలాదిమంది పాల్గొనటంతో జనప్రవాహంలా మారింది.

ఆదేతరహాలో చంద్రబాబును పోలీసులు నిలువరించినపుడు అనపర్తి మార్చ్ కు శ్రీకారం చుట్టారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రజలను చైతన్యపరచేందుకు చంద్రబాబు రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. అదే క్రమంలో అనపర్తికి వెళ్ళే సమయంలో పోలీసులు ఆయనను నిలువరించే ప్రయత్నం చేశారు. వాహనాలను రహదారిపై అడ్డుగా నిలుపటం తో పాటు ఏకంగా పోలీసులే రోడ్డుపై బైటాయింపు జరిపి చంద్రబాబు వాహనశ్రేణి ముందుకు సాగకుండా చేశారు. దీనిపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడిపి శ్రేణులు సైతం తీవ్రంగా ప్రతిఘటించాయి. చంద్రబాబు తన వాహనం దిగి దాదాపు 8 కిలోమీటర్ల దూరంలో వున్న గమ్యాన్ని చేరేందుకు కాలినడకన బయలుదేరారు. వ్యక్తిగత రక్షణ సిబ్బందితో పాటు, పార్టీ శ్రేణులన్నీ చంద్రబాబును అనుసరించాయి. మహాత్ముడు తలపెట్టిన దండి మార్చ్ తరహాలో అనపర్తి మార్చ్ కొనసాగింది. మార్గమధ్యంలోనూ పోలీసులు నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజాసమూహం ముందు వెనకంజ వేయక తప్పలేదు. ఒకటి రెండు చోట్ల లాఠీచార్జీ సైతం జరిపి, పలువురు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. అప్పటికే చీకటిపడటంతో దారిపొడవునా కార్యకర్తలే సెల్ ఫోన్ లైట్ల వెలుగులో చందబాబుకు దారి చూపారు. దేశంలోనే సుదీర్ఘరాజకీయానుభవం నున్న, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనాయకునిగా రికార్డు సృష్టించిన, జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతా వలయంలో వున్న చంద్రబాబు వంటి నాయకుడు ఏడుపదుల పైబడిన వయసులో ప్రజాహక్కుల పరిరక్షణ కోసం చిమ్మచీకటిలో 8 కిలోమీటర్ల పొడవునా కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితులు రాష్ట్రంలో అనాగరిక పరిస్థితులకు దర్పణం పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో హక్కుల హననం ఏ స్థాయిలో జరుగుతుంది అనటానికి ఈ సంఘటనే నిదర్శనం.



రాజమండ్రి నుంచి హైదరాబాద్ చేరుకున్న టీడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన టీడిపి సికింద్రాబాద్ ఇన్‌ఛార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్, పాట్టి శ్రీను, చంద్రమోహన్, లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి స్ఫూర్తిని దెబ్బతీయలేరు




(మొదటిపేజి తరువాయి)
శుక్రవారం రాత్రి అనపర్తి వెళ్లకుండా పోలీసు బలగాలు అడుగడుగునా అడ్డగించాయి. చంద్రబాబు కాలినడకనే అనపర్తి కి బయలుదేరారు. పోలీసులు కల్పించిన అడ్డంకులును అధిగమిస్తూ, ఆటంకాలను విచ్ఛిన్నం చేసుకుంటూ ప్రజలు, టిడిపి శ్రేణులు చంద్రబాబుకు దారి చూపాయి. ఈ సందర్భంగా పోలీసులు తనకు మార్గమధ్యంలో కల్పించిన ఆటంకాలు సంబంధించిన దృశ్యాలను చంద్రబాబు తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. అనపర్తి సంఘటనతో ప్రజలు తిరుగుబాటు చేస్తే ప్రభుత్వం తలవంచక తప్పదన్న విషయం స్పష్టమైంది.

# జనయాత్రగా మారిన పాదయాత్ర

(మొదటిపేజి తరువాయి)
వార్తలు రాష్ట్రవ్యాప్తంగా వున్న టీడిపి అభిమానులను కలవరపరచింది. వాస్తవానికి పాదయాత్రను నిర్విరామంగా కొనసాగించాలని లోకేష్ తొలుత భావించారు. అయితే మహా శివరాత్రి పెద్ద పర్వదినం కావటంతో కార్యకర్తలు, ప్రజల విజ్ఞప్తి మేరకు ఒకరోజు విరామం ప్రకటించారు. టీడిపి అభిమానులు, కార్యకర్తలు దైవదర్శనం చేసుకోవటంతో పాటు ప్రభలు కట్టుకునే ఆనవాయితీ కి భంగం కలుగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టీడిపి నాయకులు చెబుతున్నారు. యువగళం పాదయాత్ర 18 వ తేదీనుంచి యధానిధిగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని వారు ప్రకటించారు. పాదయాత్రకు గ్రామగ్రామాన అద్భుత స్పందన లభిస్తోంది. అధికార పార్టీ బలంగా వున్నట్టు భావిస్తున్న ప్రాంతాలలో సైతం లోకేష్ కు అశేష జనాదరణ లభిస్తుండటం వైసీపీ నాయకులను కలవరపరుస్తోంది. యువగళం పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన సమస్యలు అన్నింటిని లోకేష్ పరిగణలోకి తీసుకొని వాటిపై తగిన విధంగా స్పందిస్తున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆయావర్గాలకు హామీలు ఇస్తూనే, మరోవైపు కార్యకర్తలలో మనోస్థైర్యం దెబ్బతినకుండా వారిలో ఉత్తేజం నింపుతున్నారు. అవసరార్థులకు అవసరమైన సహాయాన్ని అందజేస్తున్నారు. మంత్రి రోజా ఇంటికి చీర, గాజులు ఇచ్చేందుకు వెళ్ళిన మహిళలను పోలీసులు అరెస్టు చేసినప్పుడు లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెయిలుపై వారు విడుదలై రాగానే వారందరికి చీర, గాజులు ఇచ్చి సమస్కరించారు. వారిని తీసుకువచ్చిన ఆటోను పోలీసులు సీజ్ చేసి తీసుకెళ్లటంతో, ఆ డ్రైవరు ఉపాధి కోల్పోయారు. దీంతో అతనికి కొత్త ఆటో కొని ఇస్తానని భరోసా ఇవ్వటం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. లోకేష్ ప్రజలకు ఇస్తున్న హామీలు, పార్టీ శ్రేణులకు కల్పిస్తున్న భరోసాతో టిడిపి పట్ల వారిలో విశ్వాసం మరింత అధికమవుతోంది. దాదాపు 4వందల రోజుల పాటు జరుగనున్న సుదీర్ఘ పాదయాత్ర లో కేవలం మూడువారాలకే అధికార పార్టీకి లోకేష్ ముచ్చెమటలు పట్టించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# నియంతలందరూ కాలగర్భంలో కలిసి పోయారు

**- కింజరాపు అచ్చెన్నాయుడు**

అనపర్తి సంఘటనలో చంద్రబాబు నాయుడు సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని, ఇది వైసీపీ అరాచక పాలనకు పరాకాష్ట. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులే శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆరోపించారు. టిడిపి కార్యకర్తల్ని రెచ్చగొట్టి పోలీసులే లాఠీ ఛార్జ్ చేసి, తిరిగి కార్యకర్తలపైనే కేసులు పెడతారా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఇటువంటి దుర్మార్గం ఎక్కడైన ఉందా, తప్పుడు కేసులకు బయపడేవారు టీడీపీలో ఎవరూ లేరని స్పష్టంచేశారు. పోలీసులు ఏకపక్ష వైఖరితో ఖాకీ డ్రస్ సిగ్గుపడుతోందని, జగన్‌కి తొత్తుల్లా పనిచేస్తున్న పోలీసుల పేర్లు రాస్తున్నామని, ఎవరినీ వదిలేది లేదని హెచ్చరించారు. ఒక్క రోజు వెయ్యి మందిపై కేసులు పెడతారా, 85 లక్షల మంది తెలుగుదేశం కార్యకర్తలు ఉన్నాం, మీరు ఎన్ని కేసులు పెట్టినా ప్రతిఘటించి తీరుతాం, రానున్న రోజుల్లో అంతకంతకు రెట్టింపు ఇచ్చి తీరుతామని పేర్కొన్నారు.